SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది
ప్రతివారం తప్పక చదువుచున్నారా?

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం సంచిక విజయవాడ గురువారం 20-5-1971 Regd. U. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 58 సంచిక 49 6 పుటలు 15 పైసలు

30382

ఆరోగ్యం నుండి ప్రగతి గాంచినది పండితశ్రీ డా. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆయుర్వేదాశ్రమం (స్త్రీ) వసుబుడ్డి అగ్రహారం రోడ్ విజయవాడ-17

తెలంగాణా సమస్యపై మధ్యేమార్గ అన్వేషణకు చెన్నారెడ్డి సుముఖత

చర్చలద్వారా పరిష్కార సాధనకు ప్రజాసమితి సిద్ధమని ప్రకటన

ప్రధాని ఇప్పుడు తగు మార్గం సూచించగలరని ఆశాభావం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, మే 19:

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు వాంఛితమని తక్షణం అమోదించే అవకాశం లేనప్పుడు, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అనేది కాకుండా, మధ్యేమార్గం ఏదైనా ఉంటే, దానిని సమాలోచనలద్వారా రూపొందించుకొనవచ్చునని తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షులు డా. చెన్నారెడ్డి ప్రకటించారు.

ఉప్పల్‌లో జరిగిన భారత యువజన సంఘ వార్షిక సభకు లయన ప్రారంభోత్సవం చేస్తూ డాక్టర్ చెన్నారెడ్డి ఈ ప్రకటన చేశారు.

తెలంగాణకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడకుండా, మధ్యేమార్గ పరిష్కారాన్ని సమాలోచనల ద్వారా రూపొందించుకొనడానికి ప్రజాసమితి సిద్ధమేనని డా. చెన్నారెడ్డి చేసిన ఈ ప్రకటన ప్రజాసమితి వైఖరిలో ఒక మలుపుగా పరిశీలకులు భావిస్తున్నారు.

తెలంగాణా సమస్య పరిష్కారానికి మూడు మార్గాలు కలవని డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు. అవి ఇవి:— 1. సరాసరి తెలంగాణను ప్రత్యేక రాష్ట్రం చేయడం. 2. యథాస్థితి కొనసాగింపు, 3. ప్రత్యేక రాష్ట్రంగానూ, ఏకీకృత మధ్యేమార్గపు ఏర్పాటు.

తెలంగాణా సమస్యకు ఏకాంతి పరిష్కారాన్ని అయినా ప్రధాని ఇప్పుడు రూపొందిస్తారని, పరిణతి పొందిన సంస్థగా ప్రజాసమితి ఈ సందర్భంలో అవసరమైన రాజనీతిజ్ఞతను ప్రదర్శిస్తుందని, మొత్తం పరిస్థితి సుస్పష్టమైనప్పుడు తుది నిర్ణయానికి రావడంలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుందని కూడా డాక్టర్ చెన్నారెడ్డి ప్రకటించారు.

ప్రాంతీయ సంఘం అధ్యక్షులు శ్రీ చొక్కారావు సూచించినట్లుగా చెప్పబడుతున్న చేపాలయం పద్ధతి సభకాన్ని గురించి డాక్టర్ చెన్నారెడ్డి ప్రస్తావిస్తూ, తెలంగాణా సమస్య పరిష్కారానికి శ్రీ చొక్కారావు తనకు తోచిన మార్గంలో ప్రయత్నాలు చేస్తున్నారనీ, ఆయన అప్పుడప్పుడు తనను కలుసుకుంటున్నారనీ, తెలంగాణా సమస్యను గురించి వేరు వేరు అంశాలుగాను, ప్రత్యామ్నాయాలు ప్రతిపాదనా రూపంలో సూచనలు, తర్కాలు సాగిస్తూ వచ్చారని కూడా వెల్లడించారు.

టర్కీలో ఇజ్రేలీ దౌత్య ప్రతినిధి అపహరణ

పందలాది అదిరాగ్రహాల అరెస్టు

ఇస్తాంబుల్, మే 19: ఇజ్రేలీ దౌత్య ప్రతినిధి ఫ్రాంబ్లిమోర్నోస్‌ను అపహరించుకుపోయిన దుండగులు గురువారం మధ్యాహ్నంలోగా విడుదల గెరిల్లాలను జైళ్ల నుంచి విడుదల చేయకపోయినట్లయితే ఆతనిని చంపివేస్తామని బెదిరిస్తున్న తన్నుణ్యాలో టర్కీ ప్రభుత్వం కొన్ని వందల మంది అదిరాగ్రహాలను పట్టి జైళ్లలో వేయటం ప్రారంభించింది.

'సమైక్యత' 'వెల' పెరిగినట్టుందే!

ప్రధానమంత్రి ఢిల్లీకిరాక

న్యూఢిల్లీ, మే 19: ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి వైజాగ్, రాజకోట్ అలా రెండు రోజులపాటు గడిపి ఇవాళ ఢిల్లీకి తిరిగి వచ్చారు.

గ్రూప్ ఇన్సూరెన్స్ 30 శాతం తగ్గింపు

జపాన్ బృందంచే మనాస్లు శిఖరం అధిరోహణ

పండిషుర్, మే 19: గ్రూప్ ఇన్సూరెన్స్ ప్రీమియం 25 నుండి 30 శాతం వరకు తగ్గించబడినదని జీవిత భీమా సంస్థ విజ్ఞప్తి చేసింది.

ఈ విషయాన్ని జీవితభీమా సంస్థ అధ్యక్షులు శ్రీ టి. ఎ. పాయ్ నేడిచ్చిన విలేకరులకు తెలియజేస్తూ ఈ తగ్గింపు జూన్ నుండి అమలులోకి రాగలదని అన్నారు.

గ్రూప్ ఇన్సూరెన్సు పరిధిలో ఆకర్షణీయంగా చేయటానికి జీవిత భీమా సంస్థ ఈ నిర్ణయం గైకొన్నదనీ, గ్రూప్ ఇన్సూరెన్సు ద్వారానే భీమా పద్ధతిని ప్రజలలో ప్రత్యేకంగా ప్రచారమనీ శ్రీ పాయ్ అన్నారు.

రద్దుల దళారులను గ్రూపేగా పరిగణించే అంశాన్ని తమ సంస్థ పరిశీలిస్తున్నదని శ్రీ పాయ్ వెల్లడించారు. అటువంటప్పుడు ప్రభుత్వం యుద్ధ ప్రమాదం పరిధిలోనికి పెంచవలసి వుంటుందని ఆయన అన్నారు.

తక్కువ ప్రమాణంలో ఉన్న ఆరోగ్యవంతుల జీవితాలు భీమాకు జీవిత భీమాసంస్థ నిరాకరిస్తుంది. ఆధునిక వైద్య పరిశోధన దృష్ట్యా ఈ పద్ధతి సమీక్షణను పునః పరిశీలించడం అవసరమని శ్రీ పాయ్ చెప్పారు. సంస్థ మిగులు నిధులలో ఒక అభివృద్ధి నిధిని ఏర్పాటుచేసి ఈ రకం ప్రజలకు భద్రత చేకూర్చుటానికి ప్రభుత్వం తోడ్పడవచ్చునని, ఈ మిగులు నిధులు ప్రస్తుతం ప్రభుత్వానికి జమ అవుతున్నవని శ్రీ పాయ్ పేర్కొన్నారు.

వ్యవసాయ భీమా పథకాన్ని జీవితభీమా సంస్థ పరిశీలిస్తున్నదనీ, వ్యవసాయిక ఉపకరణాల కొనుగోలుకు ఋణాలు తీసుకునే వారికి ఈ పథకం పనిస్తుందని, శ్రీ పాయ్ వెల్లడించారు.

ఈ భీమా చేసిన వ్యక్తి ఉపకరణం కొనగా చేసిన ఋణాన్ని తీర్చకుండా చనిపోతే, బకాయి ఋణాన్ని జీవితభీమా సంస్థ చెల్లిస్తుందనీ, ఆ ఉపకరణం మృతుని వారసుల సొత్తు అవుతుందనీ, ఆయన వివరించారు.

బ్యాంకు ఖాతాదారుల గ్రూప్ ఇన్సూరెన్స్ పథకాన్ని జాతీయ బ్యాంకులు పనిచేసే అనుబంధాలతో అమలులోకి తెస్తాయని శ్రీ పాయ్ తెలిపారు.

జీవితభీమా సంస్థ అమలుపరుస్తున్న స్వంత ఇళ్లు కట్టుకోండి అన్న పథకాన్ని గురించిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, ఈ పథకం క్రింద ఋణం తీసుకున్న వ్యక్తికి ఋణాన్ని తీర్చడానికి గల శక్తిని నిర్ణయించడంలో వ్యవసాయిక ఆదాయాన్ని కూడా పరిగణనలోకి తీసుకొనే విషయాన్ని సంస్థ పరిశీలిస్తున్నదని ఆయన చెప్పారు.

వ్యక్తిగత కృషివల్ల భారీయెత్తున గృహనిర్మాణం సాధ్యంకాదు గనుక హౌసింగ్ బోర్డులు, నగరాభివృద్ధి సంస్థల వంటి సంస్థల ద్వారా ఈ పథకాన్ని అమలుపర్చాలని కూడా జీవితభీమాసంస్థ భావిస్తున్నదని ఆయన అన్నారు.

8వ కాలం తరువా

నిరుద్యోగంగా వ్యవహరిస్తున్నట్లు కనుగొన్నారు.

రాష్ట్రంలోని పాలుగురుగుర లక్షలి ఎస్. జి. ఒ. ల, ఉపాధ్యాయులు, మున్సిపల్ కార్మికుల తదితరుల సమ్మె నేడు 8వ రోజుకు ప్రవేశించింది.

నేడు సచివాలయం ముందు 30 మంది ఉద్యోగుల బృందం శాంతంగా సిట్టింగ్ జరిపింది. వెళ్ళిపోయింది పెంపారరీ ఉద్యోగులు సచివాలయంలో నేరుగుండా ఆటలాడుతారు. ఎవ్వరినీ అరెస్టు చేయలేదు.

నేడు ఉద్యోగుల హాజరు పరిస్థితి సచివాలయంలో 22.6 శాతంగాను, శాఖాధిపతుల కార్యాలయాలలో 24.16 శాతంగా ఉందని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

సమితి పర్యవేక్షణకు అంగీకరిస్తేనే బంగ్లా ప్రజలకు అమెరికా సహాయం

నవీతి కార్యాలయం, మే 19: తూర్పు బెంగాల్ ప్రజలకు మానవతా దృష్టితో యివ్వబడే సహాయాన్ని ఇక్కడ్యాన్నపడిలిగాని, ప్రైవేటు ఏజెన్సీలుగాని సంపిణీచేయడానికి, పర్యవేక్షించడానికి పాకిస్తాన్ అంగీకరిస్తేనే అమెరికా సహాయం అందజేయజాలదని అమెరికా అధికారులు తెలిపారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు యాహ్యాఖాన్ ఆర్థిక విషయాల పై సీనియర్ సలహాదారు అయిన శ్రీ ముజఫర్‌అహ్మద్ పాకిస్తాన్ తాజావైఖరిని సోమవారం నాడు వివరించినప్పుడు, ఇది పాక్ వైఖరిలో కొంత మెరుగుదలను సూచిస్తున్నప్పటికీ అది చాలదని అమెరికన్ అధికారులు పేర్కొన్నారు.

భారంటి అమరాలను యివ్వబడే సహాయాన్ని కేవలం సహాయ సంస్థలు సంపిణీ చేయడమో, పర్యవేక్షించడమో అమెరికన్ శాసనం ప్రకారం అవసరమని వారు అన్నారు.

సహాయాన్ని పాకిస్తాన్ ప్రభుత్వ సంస్థలే సంపిణీ చేయాలని సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు బ్రాసిన జవాబులో అధ్యక్షుడు యాహ్యాఖాన్ పేర్కొన్నారు. సహాయ పద్ధతిపై సహాయాన్ని సంపిణీ చేయవచ్చునని సోమవారం సాయంత్రం శ్రీ అహ్మద్ పేర్కొన్నారు. ఇస్లామియాబాద్‌లో గాని, ఢాకాలో గాని పాకిస్తాన్ అధికారులు, దాతృరాజ్యసమితి అధికారులు ఈ పద్ధతిని రూపొందించుకొనవచ్చునని సూచిస్తూ వివరాలు వెల్లడించడానికి ఆయన నిరాకరించారు.

సహాయాన్ని పంపిణీ చేయడానికి చాలినంత అంగబలం తమకున్నదని అయన చెప్పారు.

తూర్పుబెంగాలీలను, శాంతపరచి ఇస్లామాబాద్ అధిపత్యాన్ని వారేత అంగీకరింపజేయడానికి ఈ సహాయాన్ని విని యోగించవలసిందని పాకిస్తాన్ ప్రభుత్వం కోరుతున్నట్లు, అమెరికన్ అధికారులు పేర్కొన్నారు.

అయితే దేశీయ ఆర్థిక వ్యవస్థ దివాళా స్థితిలో వున్నయవల్ల, అమెరికా మాత్రమే శరణార్థులకు భారీ సహాయంతో దానిని పునరుజ్జీవింప జేయవలసి వున్నందువల్ల, పశ్చిమ పాకిస్తాన్‌లో ప్రారంభమైన ఒత్తిడి తూర్పు బెంగాల్ పట్ల, పశ్చిమ పాకిస్తాన్ వైఖరిని సడలింపజేయవచ్చని యితరులు భావిస్తున్నారు.

ఇది ఇలా వుండగా తూర్పు బెంగాల్‌కు అమెరికన్ విప్లవులు తరిగి వెళ్లడం గురించి అమెరికా ప్రభుత్వం గాని, అమెరికన్ సహాయ సంస్థగాని విశ్లేషణమేమీ చేయలేదని అమెరికన్ వర్గాల వారు తెలిపారు.

శుక్రవారం ఆంధ్రప్రదేశ్ డే లో కేంద్ర ఉద్యోగుల చేరిక

పరిస్థితి ప్రధానికి చెప్పడానికి ఢిల్లీకి ప్రతినిధివర్గ ప్రయాణం

హైదరాబాదు, మే 19:

సమ్మెచేస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగులు శుక్రవారం జరిపే ఆంధ్రప్రదేశ్ డే ఊరేగింపులో, సభలలో పాల్గొనవలసిందిగా కేంద్ర ప్రభుత్వోద్యోగుల, కార్మికుల (ఆంధ్రప్రదేశ్) సభవారు తరు అనుబంధ సంఘాలన్నింటిని కోరారు.

ఈనెల 21వ తేదీని వృత్తిరీతుల సంస్మరణ దినంగా పరిగణించాలని కూడా రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు నిర్ణయించుకున్నారు.

సమ్మె చేస్తున్న ఉద్యోగుల నాయకులతో ముఖ్యమంత్రి వెంటనే సమాలోచనలు ప్రారంభించాలని కూడా కేంద్ర ఉద్యోగుల సమాఖ్యలో తీర్మానించారు.

ఆంధ్రప్రదేశ్‌లో సమ్మె చేస్తున్న నాలుగు లక్షలమంది ప్రభుత్వోద్యోగుల పరిస్థితిని గురించి ప్రధానికి వివరించడానికి గాను అఖిలభారత రాష్ట్రప్రభుత్వోద్యోగుల సమాఖ్య కార్యనిర్వాహక శ్రేణులు అరవిందఘోష్, ఎ. శ్రీరాములు, పి. ఎస్. శుక్లా, ఎం. ఎస్. కార్మికే నేటి రాత్రి ఢిల్లీకి ప్రయాణమై వెళ్లారు.

యు. ఎ. ప్రభుత్వోద్యోగుల సంయుక్త సంఘం అధ్యక్షులు శ్రీ పి. ఎస్. శుక్లా పేరోక్ ప్రకటన చేస్తూ రాష్ట్రప్రభుత్వోద్యోగుల న్యాయమైన కోర్కెలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించాలనీ, రాష్ట్రంతో పాటు ప్రభుత్వ ప్రతిష్టంభనను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. తాత్కాలిక సహాయాన్ని కూడా మంజూరు చేయడానికి నిరాకరించడం ద్వారా రాష్ట్రప్రభుత్వం ప్రజలకుగాని బాధపడుతున్న తన సిబ్బందికి గాని న్యాయం జరిగించడం లేదనీ, సాధారణ విధానాలను అనుసరించవలసిన ప్రభుత్వ

మిగతా 4వ కాలంలో

భారత గస్తీ పడవపై పాక్ సేనల కాల్పులు

24 పరగణాల జిల్లా, బసీరత్ ప్రాంతంలోని జరున్‌హాట్ వద్ద భారతీయ సరిహద్దు భద్రతా దళానికి చెందిన ఒక ఫైరీ లాంచీ, గస్తీ నిమిత్తమై పాకిస్తాన్ సైనికులు విచ్చల మరక పాకులు, తుపాకులతో కాల్పులు జరిపారు.

బరుతిహాట్ నది ఒడ్డుపై వున్న ఒక గ్రామస్థుడు పాకిస్తాన్ సైనికుల తుపాకి నుంచి తూటి మరణించాడు.

మరతుపాకుల సుండ్లకు ఫైరీ రాయిలో వున్న నలుగురు ప్రయాణికులు గాయపడ్డారని అధికార ప్రతినిధి ఒకరు నిన్న రాత్రి చెప్పారు.

సరిహద్దు భద్రతా దళానికి చెందిన పడవ ఝిక్కాంగడ్ ఎదురు కాల్పులు జరిపి పాకిస్తాన్ తుపాకులను మౌనం వహించేట్టు చేసింది.

సాయంత్రం 5—40 గంటలవేళ సంజె వెలుతురు ఇంకా బాగా ఉన్న సమయంలో పెద్దతీరాలపైనా, గస్తీ పడవపైన పాకిస్తానీ సేనలు మరణపాకులు, శతఘ్నులతో కాల్పులు ప్రారంభించినట్టు ఇక్కడకు అందిన వార్తలు తెలుపుతున్నవని ఆ ప్రతినిధి చెప్పారు.

ఈ రెండు పడవల పైన భారతీయ పతాకాలు ఎగురుతున్నవని, అవి భారతీయ జలాల లోపల ఉన్నవని, ఆకస్మాత్తుగా పాకిస్తానీ సేనలు వాటిపై కాల్పులు ప్రారంభించినవని ఆయన అన్నారు.

ఇజేల్ దౌత్య వ్యవహర్త విడుదలకు అపహరణ దారుల షరతు

టర్కీ ప్రభుత్వం తిరస్కృతి

ఇస్తాంబుల్, మే 19 : ఆరెస్టు అయిన తీవ్రవాద నాయకుడి సభ్యులను విడుదల చేయకపోతే తాము అపహరించి తీసుకువెళ్లిన ఇజేల్ దౌత్య వ్యవహర్త ఎఫ్రియామ్ ఎల్‌రోమ్‌ను కాల్చి చంపగలమని ఆయనను ఎత్తుకు వెళ్లినవారు చేసిన బెదిరింపును టర్కీ ప్రభుత్వం ఖాతరు చేయలేదు.

మే 20వ తేదీలోగా తమకు జవాబు చెప్పాలని అపహరణదారులు గడువు పెట్టారు. టర్కీ ప్రభుత్వం అనుసరించబోయే గట్టి విధానాన్ని మొన్నరాత్రి రేడియోలో ప్రసంగిస్తూ ఉపప్రధాని సాలీ కోకాన్ వివరించారు. ఇజేల్ దౌత్య వ్యవహర్తను కనుక విడుదల చేయకపోతే విసేరించబడిన ప్రజా నియమక్తి దళం సభ్యులందరికీ నిర్బంధ లేకుండానే మరణశిక్ష విధించే బిల్లును పార్లమెంటులో ప్రతిపాదించాలని ఆయన నిశ్చయించారు.

కలకత్తాలో ఫార్వర్డ్ బ్లాక్ నాయకుని హత్య

కలకత్తా, మే 19 : శ్యామ్‌బజార్ శాసనసభ నియోజక వర్గానికి చెందిన ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి శ్రీ అజిత్‌బిస్వాస్‌ను దుండగులు నిన్న రాత్రి కాల్చి చంపారు.

ఉత్తర (జల్పాయ్) బోరాబగాన్ (కలకత్తా) డమ్ డమ్ (24 పరగణాలు) తోపాటు ఇక్కడ ఉపఎన్నిక జరుగనున్నది ఉన్నది.

మాజీ శాసనసభ్యుడయిన శ్రీ బిస్వాస్‌కు ఈ నియోజకవర్గంలో మార్కిస్టు అభ్యర్థితో ముఖాముఖి పోటీలో ఉన్నారు.

కాట్మాండు, మే 19: ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించటానికి వెళ్లిన అంతర్జాతీయ బృందంలోని యిద్దరు బ్రిటిష్‌వారు, యిద్దరు జపానీయులు ప్రాథమిక శిబిరానికి 2500 అడుగుల ఎత్తులో 5వ శిబిరం వద్ద తీవ్ర వైపున మంచుగాలుల మధ్య వున్నట్లు యిప్పటికు అందిన ఒక రేడియో సంకేతం ఎలా తెలుస్తున్నది. రెండు వారాల నుండి వారు ఆ శిబిరంలోనే వున్నట్లు తెలుస్తున్నది.

బీహార్ ప్రభుత్వానికి బి. కె. డి. బెదిరింపు

పాట్నా, మే 19 : సమస్యలు సంఘం తీసుకుంటున్న వూగిసలాడే నిర్ణయాలకు విరసనగా మంత్రి పదవులకు రాజీనామా చేయటానికి సిద్ధంగా ఉన్నదని ఎస్. వి. డి. ప్రభుత్వంలో భాగస్వామి అయిన బి. కె. డి. నేత జెదిరింపడంతో ప్రభుత్వ సంక్షోభంలో కొత్త మలుపులు ఏర్పడింది.

భారతీయ క్రాంతిదళ్ జాతీయ కార్య వర్గ సభ్యుడు శ్రీ ఎల్. కె. సిన్హా, బీహార్ బి. కె. డి. ప్రధాన కార్యదర్శి శ్రీ జె. ఎల్. పి. వర్మ నిన్నశుక్రవారం సంయుక్త ప్రకటన జారీ చేస్తూ తమ నిరసన తెలియ జేయడానికి ప్రధాన చర్యగా మొన్నటి నుంచి పార్టీ ప్రతినిధులు సమస్యలు సంఘం సమావేశాలను బహిష్కరించడం ప్రారంభించారని అన్నారు.

సమస్యల సంఘం నిర్ణయాలు అమలు జరిపేటప్పుడు విధానానికి వ్యతిరేకంగాను, బి. కె. డి.ని నిర్లక్ష్యం చేసి అవమానపరచే విధంగాను ఉన్నదని తెలుపుతూ సిన్హా బీహార్ ముఖ్య మంత్రి శ్రీ కర్పూరీ ఠాకూర్‌కు కూడా ఒక లేఖ వ్రాశారు.

అల్పసంఖ్యాక వర్గాల వ్యవహారాల పరిశీలక సంఘం, లోహా నాయకుడు, సంతాల్ పట్టణాల అభివృద్ధిబోర్డు, జైళ్ల సంస్కరణల సంఘం నిర్ణయాలు ఉల్లంఘించబడినవని ఆయన పేర్కొన్నారు.

312 మంది సభ్యులకు సభలో బి. కె. డి. సభ్యులు 7 గురు ఉన్నారు.

పాక్ సైన్యంచే బ్రాహ్మణబారియా పట్టణం మొత్తం తుడిచివేత

దారుణాన్ని ప్రత్యక్షంగా చూచిన న్యూజిలాండ్ మిషనరీ నర్సుల వెల్లడి

ఆగర్తలా, మే 19 : బంగ్లాదేశ్ కోమిల్లా జిల్లాలోని బ్రాహ్మణబారియా పట్టణం పట్టణాన్ని మొత్తముగా, పశ్చిమ పాకిస్తాన్ సైన్యం తుడిచిపెట్టివేసిందని, న్యూజిలాండ్ బాప్టిస్ట్ చర్చికి చెందిన ఇద్దరు మిషనరీ నర్సులు నిన్న వెల్లడించారు.

ఈ మిషనరీలు ఇరువురూ, క్రైస్తవ చర్చికి చెందిన కుమారి (మిస్) దొరాతి మెక్‌కెనయా, ఇండియాకి చెందిన మిస్ పెర్ల్ లెయిలర్ వ్యవహరించే ముందు సైన్యం బ్రాహ్మణబారియా పట్టణాన్ని కొల్లగొట్టారని ఇక్కడ పర్యటించిన, భారత, విదేశీ విలేకరుల బృందానికి వెల్లడించారు.

మిస్ మెక్‌కెనయా, మిస్ లెయిలర్ ఇద్దరూ శిక్షణపొందిన నర్సులు.

అయితే పాకిస్తాన్ ఫైటర్ విమానాలు పట్టణంపై బాంబులు వేసినమీదట తాము అక్కడినుండి వచ్చివేశామని, తమ నివాసం పైన కూడా బాంబు దాడిలో ఒక గుండు పడిందని వారు తెలియజేశారు.

ఒక ట్రక్కులో కొంత దూరం, కాలినడకను కొంత ప్రయాణం చేస్తూ వారు తమతోపాటు 78 మంది పిల్లలను, వృద్ధులయిన పురుషులను, స్త్రీలను అగర్తలాకు తీసుకునివచ్చారు.

అక్కడ ముక్తిపౌజులు నిర్మూలించబడినవి పట్టణాన్ని విజయుణ చేయటం పాకిస్తాన్ సైన్యం కాల్పులు జరపడం, బాంబులు వేయటం సాగించింది.

బ్రాహ్మణబారియాపై అనుపు సంపాదించినమీదట, పాకిస్తాన్ సైన్యం పట్టణాన్ని లూటీ చేసి, నేలమట్టం చేసిందని వారు చెప్పారు.

అవామీలీగ్ మద్దతుదార్లు, బెంగాలీలు కాబటువంటి ఇతర ముస్లిములపై దాడులు జరపడంతో ఈ సంఘటనం ప్రారంభం అయిందనే ఆరోపణలను మిషనరీలు గట్టిగా త్రోసివుచ్చారు.

మేము చూసినదాన్నిబట్టి చెప్పాలంటే, ఇది ఏమాత్రం నిజంకాదు. బ్రాహ్మణబారియాలో బిహారీ ముస్లిములు ఉన్నారు కాని, అక్కడ మేము ఏప్రిల్ 9 వరకు ఉన్నాం, అంతవరకూ వారెవ్వరిపైనా దాడి జరుగలేదు. కాబట్టి ఈ ఆరోపణకు ఆధారంలేదు అని వారు వివరించారు.

ప్రస్తుత సంఘటనలు రేపెట్టింది పశ్చిమ పాకిస్తాన్ సైన్యమేనని, మార్చి 25న ఢాకా యూనివర్సిటీపై దాడి చేయటంతో కళ్లోలాన్ని వారు రగులుకొల్పారనీ పై ఇరువురు మిషనరీ నర్సులు చెప్పారు.

ప్రస్తుతం అగర్తలాలో వారిద్దరూ మకాం చేస్తున్నారు.

పాకిస్తానీ సైన్యం ఆక్రమించుకొని బ్రాహ్మణబారియా పట్టణంలో మామూలు పరిస్థితి నెలకొన్ననమాటట అక్కడకు తిరిగి వెళ్లాలని వాంఛిస్తున్నామని వారు తెలియ జేశారు.

శరణార్థులకు సహాయం సమస్య

భారత్ అధికారులతో పరిషత్సభ్యుల చర్చలు

న్యూఢిల్లీ, మే 19 : తూర్పు బెంగాల్ నుంచి వస్తున్న శరణార్థులకు సహాయానికి గాను 200 కోట్ల రూపాయలు సహాయం అంద చేయాలన్న భారత ప్రభుత్వం విజ్ఞప్తిపై శ్రీ వాల్టర్ మాసె నాయకత్వాన ఈ సమితి బృందం నిన్న పునరావాస, ఆర్థిక మంత్రిత్వశాఖల అధికారులతో వివరంగా చర్చలు జరిపారు.

భారతలోని ఇతర సమితి సభ్యుల ప్రతినిధులు కూడా ఈ చర్చలలో పాల్గొన్నారు.

30 లక్షల మంది శరణార్థులకు సహాయ కార్యక్రమాలకుగాను ఆరునెలల కాలానికి 132 కోట్ల రూపాయిలు అవసరం కాగలదని పునరావాస మంత్రిత్వశాఖ అంచనా వేసింది. మొత్తానికి భారత్‌కు వచ్చిన కాందిశీకుల సంఖ్య 2ది లక్షలకు చేరింది.

కాందిశీకులు భారత్ తరలివస్తున్నప్రస్తుత స్థితి యిలాగే అదుపులోనే వీరసంఖ్య 50 లక్షలకు మించగలదని భావించబడుతున్నది. అప్పుడు సహాయ కార్యక్రమాలకుగాను భారత ప్రభుత్వానికి 200 కోట్లు అవసరం కాగలదు.

పాకిస్తాన్ ప్రభుత్వం వైఖరివల్ల ఉపఖండంలో శాంతికి విఘాతం

—ప్రధాని ఇందిరా గాంధి విమర్శ

వాషింగ్టన్, మే 19 : పాకిస్తాన్ ప్రభుత్వం తూర్పు బెంగాలులో పరిస్థితి పట్ల తాను వ్యవహరిస్తున్న తీరు ద్వారా ఉపఖండంలో శాంతికి విఘాతం కలిగిస్తున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విమర్శించారు.

శ్రీమతి గాంధి ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, తూర్పు బెంగాలులో పరిస్థితిపట్ల, అసంఖ్యాకంగా శరణార్థులు భారత పలాయనం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.

మొత్తం పరిస్థితి మాపై తీవ్ర భారాన్ని మోపింది. అక్కడ (తూర్పుబెంగాల్‌లో) ఏమి జరిగినా మేము తీవ్ర ఇబ్బందికి గురి అయినాము అని శ్రీమతి గాంధి అన్నారు.

పరిహరించ దాటివచ్చిన శరణార్థులు ఇప్పటికే 10 లక్షల మంది మా దేశంలో ఉన్నారు. ఇది ఈ ప్రాంతం ఆర్థిక వ్యవస్థకు, రాజకీయ జీవనానికి దెబ్బ తలిగిస్తున్నది. ఇది పూర్తిగా పరిస్థితులను తారుమారు చేస్తుంది. ఈ భారతబండి పెట్టుకోవడం మాకు ఇష్టంలేదు అని శ్రీమతి గాంధి అన్నారు.

నాలు ప్రదేశాలకు, అస్సాంలకు ప్రమాదం ఏర్పడినప్పుడు వారికి సహాయపడడం తమకు ఇష్టమేనని, కాని అంతా సరిహద్దాన వారు తిరిగి వెళ్లిపోవాలని ఆమె అన్నారు.

తూర్పుబెంగాలులో పోరాటం భారత్ పాకిస్తాన్‌ల మధ్య దీర్ఘకాలిక శాంతి ఒప్పందాలు మరింత కష్టం అయ్యేట్టు చేసిన ఏమి అవుతుందో అన్నారు.

పాకిస్తానుకు అమెరికా ఆయుధ సహాయానికి అమె తమ వ్యతిరేకత తెలిపారు.

ఇద్దరుపాకిస్తానీయులకు 10 ఏండ్లు జైలుశిక్ష

భారత్‌లో గూడచారి చర్యలు జరిపిన నేరంపై

చండీగఢ్, మే 19 : గూడచారి చర్యల నిర్వహణ ఆరోపణలపై ఇద్దరుపాకిస్తానీయులకు ఒక్కొక్కరికి సెషన్స్ న్యాయమూర్తి శ్రీ జోగేందర్ సింగ్ మందర్ కిన్ను నాలుగు నాసాలనుంచి 10 ఏండ్ల దాకా కఠిన జైలు శిక్షలు విధించారు.

మహమ్మద్ ఇక్బాల్ అలేలాల్ బాంది, అలీ అజీ సోదాగర్ (పాక్ జాతీయులు) కృష్ణలాల్ పెరా, కాశ్వారల్ హార్ పాల్ సింగ్ పూరిలకు 10 సంవత్సరాల కఠిన శిక్ష విధించారు. కార్యదర్శి హాట్ సింగ్‌కు రెండు సంవత్సరాలు, పీధు అనే రషీద్‌కు నాలుగు నెలలు జైలుశిక్ష విధించారు.

మహమ్మద్ ఇక్బాల్ అనే లాన్సర్ పాకిస్తాన్ గూడచారి శాఖకు చెందినవాడని 1967 మార్చిలో ఎలాంటి పాస్‌పోర్టు లేకుండా పాకిస్తానునుంచి భారత్ వచ్చాడని ప్రాసిక్యూషన్‌వారు చెప్పారు.

అల్కాపాధు అనే రషీద్‌ను చండీగఢ్‌లో కలుసుకుని భారత విమానదళానికి చెందిన రహస్య సమాచారం, పత్రాలు సేకరించి అలీ అనే సోదాగర్‌తో కలిసి పాకిస్తానుకు వెళ్లాడు.

తరువాత మహమ్మద్ ఇక్బాల్ పెద్దకూర్లు పాకిస్తాన్‌నుంచి భారత్ వచ్చి భారత విమాన దళాలకి చెందిన రహస్య సమాచారం, పత్రాలు సేకరించి అలీ అనే సోదాగర్‌తో కలిసి పాకిస్తానుకు వెళ్లాడు.

తరువాత మహమ్మద్ ఇక్బాల్ పెద్దకూర్లు పాకిస్తాన్‌నుంచి భారత్ వచ్చి భారత విమాన దళాలకి చెందిన రహస్య సమాచారం, పత్రాలు సేకరించుకొని వెళ్లాడు. భారత విమానదళాలకి చెందిన కృష్ణలాల్ పెరా, కాశ్వారల్ హార్ లాల్ సింగ్‌పూరి, రోషన్ సింగ్ కూడా ఇతనికి తోడ్పడ్డారు.

ఆంధ్ర ఎన్.జి.వోలకు తమిళనాడు ఎన్. జి. వోల మద్దతు

మద్రాసు, మే 19 : ఆంధ్రప్రదేశ్‌లో ఎన్. జి. ఒ. ల సమ్మెను అణచి వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అమానుషమైన దమన చర్యలు అనుసరిస్తున్నదని తమిళనాడు ఎన్. జి. ఒ. ల సంఘం ఆరోపించింది.

వేలాది మంది ఉద్యోగులు అరెస్టు చేయబడ్డారని, "మన సోదరులు కొందరు తరిమివేయబడ్డారు;" అని కూడా తమిళనాడు ఎన్. జి. ఒ. ల సంఘం తన ప్రకటనలో ఆరోపించింది.

వారి హిరాటం, మన శ్రేయస్సు అని నాథాన సంబంధం కలవి అని కూడా ఆ ప్రకటన పేర్కొన్నది. మే 21వ తేదీన నిరసన సమావేశాలు జరిపి, ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఒ. ల పట్ల సంఘీభావం వ్యక్తం చేస్తూ తీర్మానాలు ఆమోదించనున్నదిగా తమిళనాడు సంఘాలకు విజ్ఞప్తి చేసింది.

దిగజారుతున్న తూర్పుబెంగాల్ పరిస్థితి

పాశ్చాత్య దేశాలకు భారత్ సూచన

లండన్, మే 19 : తూర్పుబెంగాల్ పరిస్థితి త్వరలో మెరుగుపడటం జరిగితే తప్ప తాను ఎటువంటి నిర్దిష్టమైన చర్య తీసుకోవాలో త్వరలో ఆలోచించవలసి ఉంటుందని పాశ్చాత్య రాజ్యాలకు భారతదేశం చెప్పినట్లు తెలుస్తోంది.

పరిస్థితి నానాటికి దిగజారిపోయి, భారతకు సాంఘిక, ఆర్థిక సంబంధమైన క్లిష్ట పరిణామాలు సంభవిస్తున్నవని, పాశ్చాత్య రాజ్యాలకు భారత్ తెలియజేసింది. భారత్ పరిస్థితులలో వచ్చిపడిన శరణార్థులు దేశానికి బృహత్తరమైన సమస్యలను తెచ్చిపెడుతున్నారు.

తూర్పు బెంగాలులో తన చర్య ద్వారా పాకిస్తాన్ భారతదేశానికి అతి తీవ్రమైన క్లిష్ట పరిస్థితిని తెచ్చిపెట్టింది. ఇ విధంగా ప్రవర్తించడానికి ఏ దేశానికి హక్కు ఉండదు. పరిస్థితి మెరుగుపడితే తప్ప, భారత దేశం నిర్దిష్టమైన చర్యలను గురించి పరిశీలించవలసి ఉంటుంది అని భారత్ పాశ్చాత్య దేశాలకు తెలియపరచింది.

రాజకీయ సుస్థిరత అనేది అట్లా ఉంచి, పాకిస్తాన్ ప్రభుత్వం తూర్పు బెంగాలుకు సాంఘిక సుస్థిరతను, ఆర్థిక సుస్థిరతను నెలకొల్పజేయవలసివుందనే అభిప్రాయానికి తాను వస్తున్నట్లు మూడా భారత్ అధికారులకు తెలియజేసి, ఈ విషయంలో నుంచి, ఆ దేశాలు ఏమి చేయదలచుకున్నవో చెప్పవలసినదిగా భారత్ కోరింది.

లండన్‌లోని భారత హైకమిషనర్ శ్రీ అపాంత్ ప్రధాని విజ్ఞర్ హెత్‌తోను, విదేశాంగమంత్రి సర్ అలెక్ డగ్లస్ హ్యూమ్‌తోను గత వారం జరిపిన సమావేశాలలో ఈ సమస్య చర్చించినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

సమస్య గురించి తాము పాక్షికంగా నమ్మగలిగా ఆలోచిస్తున్నట్లు బ్రిటిష్ నాయకులు భారత్‌కు సూచ ఇచ్చారు.

కాందిశీకులకు సహాయం విషయంలో చక్రరాజ్యసమితి ద్వారా సహాయం అంద జేయాలని తాము కోరుతున్నామనీ, అందు నిమిత్తము, ఉథాంట్‌తో ఉత్తరప్రత్యుత్తరములు జరుపుతున్నామని వారు హైకమిషనర్‌కు తెలియ జేశారు.

తూర్పు పాకిస్తాన్‌లో రాజకీయ పరిష్కారం సాధించడానికి రాజకీయపరిష్కారం చేసేందుకు ఒక సాధనంగా, సహాయాన్ని నిలిపివేయాలనే సూచనను బ్రిటన్, ఇతర పాశ్చాత్య రాజ్యాలు నిరాకరిస్తున్నప్పటికీ, వాస్తవానికి కొంతకాలమునుంచి పాకిస్తానుకు పాశ్చాత్య రాజ్యాలనుండి సహాయం అందటం ఆగిపోయిందని విశ్వసించబడుతున్నది. దీనికి కారణం, ఎట్లో సహాయాన్ని అయినా నిష్ప్రయోజనంగా చేసేదిగా పరిణమించిన పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ పరిస్థితి ఉన్నదున్న పాక్ ఆర్థిక వ్యవస్థ తీరు సరిగా సమరం సూత్రాలపై ఇదివరకే రావల్పిండి నిరసనకు పోయింది. ఈ విషయం బ్రిటన్ నుంచి పాకిస్తాన్ నేనుకునే దగ్గుమతుల నిమిత్తము బుణాలను అందజేయటం గత వారం బ్రిటన్ గ్యారంటీ సమితి పరిధి లోపల నిలిపివేయటం వలన స్పష్టం అయింది. ఎట్లో తీవ్రమైన చర్యను ఈ లోపు, బయట్రా యుద్ధం సందర్భంలో పాకిస్తాన్ విషయంలో తప్ప మరే ఇతర దేశం విషయంలోను తీసుకోవటం జరుగ లేదు.

భవనం కూలి 25 మందికి గాయాలు

బొంబాయి, మే 19: దక్షిణబొంబాయిలో నిర్మాణం అవుతున్న సెంట్‌జార్జి ఆసుపత్రి సూతిన నిర్వహణ విభాగం నిన్నరాత్రి కూలి పడిపోయిన ప్రమాదంలో 25 మంది, వారిలో 6 గురు తీవ్రంగా గాయపడ్డారు.

6 గురు స్త్రీలు, 5 గురు పిల్లలతో సహా 19 మందిని ఆసుపత్రిలో చేర్చారు. మరొక ఆరుగురిని చికిత్స అనంతరం పంపివేశారు.

అన్ని విధాల వుపయోగపడే ఆల్‌పర్పస్ పంకా

క్రొత్తరకం



ఏ దశాబ్దానికి పైగా మార్కెట్‌లో పేరు మోసిన వంశా ఇప్పుడు నిరపాయకరంగా వుండేందుకు ఆధునిక పద్ధతిలో క్రొత్తరకం మెటితో అమర్చబడి లభిస్తోంది.

ముఖ్య లక్షణాలు:
- నిశ్శబ్దంగా పనిచేయడానికి దాని భాగం పూర్తిగా బేలెన్స్ చేయబడి అమర్చ బడింది.
- మెటకన్ మరుగుపరచ కూడ మౌంటెడ్ మోటారు నుండున్న నిండగా పనిచేస్తుంది.
- మన్నికగా అయిలింగ్ చేయబోవలసిన.
- పక్కన కాలం మన్నేందుకు వీలుగానే బ్యాగక మందు. వర్షింగ్ కూడ నుంచి.
- కిస్సి మెడ కేంద్రి పంకాలకి, సీలింగ్ పంకాలకి, గోడకు బ్రాకెట్ పంకా మౌంటింగ్, స్టాండ్ పంకాలకి కూడ ఏర్పాట్ల కలిగిన్నదిగా లభిస్తున్నవి.

గ్యారంటి 2 సంవత్సరాలు.

ఓరియంట్ పంకా

ఓరియంట్ జనరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్. కలకత్తా-54

ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్స్: తెలంగాణా ప్రాంతమునకు: హిందూస్థాన్ డీలర్స్ లి. 4-3-339, సుల్తాన్ బజార్, హైదరాబాద్. ఫోన్: 43458 మరియు లోగడ ఆంధ్రప్రాంతమునకు: హిందూస్థాన్ డీలర్స్ లి. రాంగోపాల్ వీధి, విజయవాడ. ఫోన్: 5691.

ఇప్పుడు సరికొత్త ప్యాక్‌లో లభిస్తోంది



ఓ ఓ బి నీలి

"పరిశుభ్రమైన తెల్లదనాన్నిస్తుంది"

ఓ.ఓ.బి నీలి నీటిలో అతి సులభంగా కరుగుతుంది, తెల్లటి దుస్తులకి సమమైన— మంచులాంటి తెల్లదనాన్నిస్తుంది. పసుపు మరక లుండవు. అపరిపూరంగుగా మారదు.

ఓ.ఓ.బి నీలి భారతదేశంలో కెల్లా పెద్దదైన, ఆధునికమైన ఫ్యాక్టరీలో పశ్చిమ జర్మనీవారి సహకారంతో తయారుచేయబడుతున్నది.

తయారుచేయువారు:
అల్ట్రామెరైన్ అండ్ పిగ్‌మెంట్స్ లిమిటెడ్
అంబత్తూరు, మద్రాసు-53.

సోల్ డిస్ట్రిబ్యూటర్స్:—
కెమ్‌డెన్ ట్రేడింగ్ కంపెనీ, 38, కవాస్జీ పటేల్ స్ట్రీట్, ఫోర్ట్, బొంబాయి 1

స్టాకిస్టులు:—
మెసర్స్ ఎస్. రమన్‌లాల్ బ్రదర్స్, 416, మింట్ స్ట్రీట్, మద్రాసు—1.

UPL-9365

పారిశ్రామికీకరణ వల్లనే వెనుకబడిన తనం తొలగిపోదు

అభివృద్ధి పథకాల అమలు పట్ల ప్రజల దృక్పథంలో మార్పురావాలని ప్రధాని వివరణ

రాణికేట్, మే 19: ఒక ప్రాంతం పారిశ్రామికీకరణ జరిగినంతమాత్రాన అక్కడ ఆర్థికంగా వెనుకబడినతనం తొలగి పోదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్నిక్కడ అన్నారు.

ఏవి దృక్పథంలో మార్పు రావడం నేడు అవసరమైన విషయమని శ్రీమతి గాంధి ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సభలో మాట్లాడుతూ చెప్పారు.

రైతుల దృక్పథంలో మార్పు రావడం వల్లనే దేశంలో ఆహారోత్పత్తి బాగాపెరిగిందని అమె అన్నారు.

మహారాష్ట్రదేశ్, జీవితంలో పెద్ద పరిణామాలు నెలకొల్పబడినవని, కాని ఆ పరిణామాలకు దగ్గరగా నివసించే ప్రజలు వెనుకబడే ఉన్నారని శ్రీమతి గాంధి అన్నారు.

ప్రజల కోర్కెలను తీర్చడానికి ఆసమైన మార్పును తీసుకురావ్వేందుకు వీలుగా సమష్టి ప్రయోజనానికి తగిన కార్యక్రమాల అమలు విషయంలో ప్రజల దృక్పథంలో మార్పు తీసుకురావాలని అమె అన్నారు.

కొండ ప్రాంతాల ప్రజల సమస్యలను గురించి ప్రణాళికా మంత్రి ప్రస్తావిస్తూ గతంలో తాను ప్రథమ పర్యటన సందర్భంలో కొండ ప్రాంతాలకు అభివృద్ధి బోర్డు నెలకొల్పాలన్న నిర్ణయం జరిగిందన్నారు. ఆ బోర్డు ఏర్పడిందని, కాని దాని ప్రయోజనం లభించలేదని ఆ బోర్డు గిరిజన ప్రజల అవసరాలు ఏ విధంగా తీర్చగలిగిందో చూడే బాధ్యత ముఖ్యమంత్రిదని అన్నారు. గిరిజన ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తమకు పూర్తిగా తెలుసునని అమె అన్నారు.

రాష్ట్రాలకు సంబంధించిన కార్యక్రమాలు కొన్ని కలవని, వాటి అమలులో ఏకైకా జాప్యం జరిగిన పక్షంలోనే ఆ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వాలద్వారా కేంద్రం తీసుకురాగలదని అమె అన్నారు.

ప్రజల శ్రేయస్సు కోసం చేయవలసిన పనులు చాలా కలవని, కాని ప్రజల భాగస్వామ్యం ముఖ్యమని అన్నారు. తమ ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి కష్టపడి పని చేయవలసిదిగా గిరిజనులను అమె కోరారు.

రు. 2 కోట్ల 10 లక్షల ఖర్చుతో సమగ్ర మంచినీటి పథకం

160 లక్షల గాలన్ల ఫిల్టర్‌ప్లాంటు విజయవాడలో నిర్మాణం: డా. కె.ఎల్.రావు వెల్లడి

విజయవాడ, మే 19 : విజయవాడ పట్టణానికి సంతృప్తికరంగా మంచినీటి సరఫరాకు ఒక సమగ్ర పథకం రూపొందులోందని అందుకు 160 లక్షల గాలన్ల ఫిల్టరు ప్లాంటు నిర్మాణం కావాల్సి ఉందని కేంద్రమంత్రి డా. కె. ఎల్. రావు నిన్న ఇక్కడ ప్రకటించారు.

హిందూస్థాన్ కన్స్ట్రక్షన్ కంపెనీ చీఫ్ ఇంజినీర్ యిక్కడికి విచ్చేసి యీ పథకాన్ని పరిశీలిస్తున్నారని, యిందుకు 2 కోట్ల 10 లక్షల రూపాయిలు ఖర్చుని అంచనావేశారన్నారు.

ఈ డబ్బును విజయవాడ మున్సిపాలిటీకి ఎల్. ఐ. సి. అప్పుగా యివ్వేందుకు అంగీకరించిందని కూడా డా. కె. ఎల్. రావు వెల్లడి చేశారు.

విజయవాడ మున్సిపాలిటీవారు యీ పథకాన్ని ఆమోదించి అప్పుకు తమ దరఖాస్తును దాఖలు చేయాల్సి ఉందని అయన వివరించారు.

ప్రస్తుతం విజయవాడలో మంచినీటి సరఫరా అసంతృప్తిగా ఉందని, అన్ని ప్రాంతాలకు సరఫరా కావటం లేదని అందరు అంగీకరించినదే. అందుకు నీటిని వివిధ ప్రాంతాలకు సరఫరా చేసే గొట్టాలను సరఫరా అయి నీటి ధారకు అగిపట్టుగా లేకపోవ ప్రతిపాదన.

తూర్పు పాకిస్తానీయులకు ఆయుధ సహాయం

అమెరికా ఆలోచన

వాషింగ్టన్, మే 19 : తూర్పు పాకిస్తాన్‌లో పరిస్థితి మెరుగుపడేటట్లు చేయడానికి అమెరికా ఆయుధ సహాయం అందించడం గురించి ఆలోచిస్తున్నదని అమెరికా విదేశాంగ శాఖ అధికారి ఒకరు తెలిపారు.

తూర్పు పాకిస్తాన్‌లో పరిస్థితి మెరుగుపడేటట్లు చేయడానికి ఆయుధ సహాయం అందించడం గురించి ఆలోచిస్తున్నదని అమెరికా విదేశాంగ శాఖ అధికారి ఒకరు తెలిపారు.

తూర్పు పాకిస్తాన్‌లో పరిస్థితి మెరుగుపడేటట్లు చేయడానికి ఆయుధ సహాయం అందించడం గురించి ఆలోచిస్తున్నదని అమెరికా విదేశాంగ శాఖ అధికారి ఒకరు తెలిపారు.

గంటల పంచాంగం

శ్రీప్రమోదిత్సర్ సం. వైశాఖ బ. దశమి
1971 వ సం. మే 20 గురువారం
నక్షత్రం: ధనిష్ఠ: ఉ. 8.07, వర్జ్యం: రా. 5.21, ఉత్తరాభాద్ర రా. 3.26
దుర్ముహూర్తం: 2.11 మొదలు 3.59 వరకు.
1971 వ సం. మే 21, శుక్రవారం
నక్షత్ర: ధ్వాదశి: రా. 2.26, శేషం: రా. 11.18, వర్జ్యం: 2.21 మొదలు 3.59 వరకు.

ఆంధ్రపత్రిక

ఒకశేషయి యొనరించిన
సత్యార్థ యుత్పేయము అను పదమంజరికను దా
నొసంగుము నని పేరుకుటికి
కాయతనము పరమ ధర్మపతుల కెల్లన్
(సుభాషితరత్నము)

శ్రీప్రమోదిత్సర్ సం. వైశాఖ బ. దశమి
గురువారం

సాల్గవ ప్రణాళిక అవస్థ

—:o:—

సాల్గవ ప్రణాళిక ఎప్పటికప్పుడు అవస్థలో పడిపోతోంది. ప్రణాళిక యొక్క స్వరూపం సంగతి నానాకాల భావనలకు గురి అవుతూ, దానికి ఇంకా తుదిరూపం ఏర్పడక ముందే, వార్షిక ప్రణాళికలు అమలు జరిగిపోతున్నాయి. ఆ వార్షిక ప్రణాళికలకే రాష్ట్రాలు కోరుతున్న మొత్తపు అంచనాలను అంగీకరించడం కష్టం అవుతున్నది. కొన్ని రాష్ట్రాల ప్రణాళికలలో గూడా లోపాలు పడుతున్నాయి. ఈ లోగా ప్రణాళికలను గురించి భావాలలో మార్పులు వస్తున్నాయి. ఒక కార్యక్రమాన్ని చేపట్టినప్పుడు దాన్ని పట్టాలు అమలు జరుపుకొంటూ పోతూ, పక్క ప్రణాళికలో కొత్త అభిప్రాయాన్ని పొందుపరిస్తే అది [illegible] ఉంటుంది. వార్షిక ప్రణాళికల రూపంలో ఒక ప్రణాళిక అమలు జరుగుతూ ఉన్న నడమధ్య దశలో కొత్త భావాలను అందులో చేరిస్తే, వెనక్కు ముందుకు లగింపు కుదరక అక్కడ ఒక కకమైన అవ్యవస్థ ఏర్పడిపోగల పరిస్థితి ఏర్పడుతుంది.

ప్రణాళికలో జరగవలసిన మార్పులు, దానికి కల్పించవలసిన దిక్కులను గురించి బహుమంది బహుకాలైన అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. సామాన్య మానవులు ఏవో అభిప్రాయాలను వ్యక్తం చేస్తే అది ఒక విషయం. అది వారి వాంఛలను, అభిప్రాయాలను వ్యక్తం చేయడం అవుతుంది. కాని అధికారంలో ఉన్నవారే ఈ వ్యవహారంలో అనేక రకాలైన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ అభివృద్ధి విషయంలో ప్రజల మనస్సులను గందరగోళ పరిచేస్తున్నారు.

ఇప్పుడు ప్రణాళికా మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఈ సాల్గవ ప్రణాళికలో వ్యవసాయానికి, వాడకం వస్తువులకు ప్రాధాన్యం ఇస్తూ వాన్ని సంస్కరించాలి అంటున్నారు. దేశంలో ప్రణాళికలను మొదలు పెట్టిన దగ్గర నుంచీ ఈ వ్యవసాయానికి ప్రాధాన్యం ఇస్తూనే ఉన్నారు. కాని ఆ రంగంలో ఇటీవలి వరకు పెద్దగా సాధించింది గమీ లేదు. ఇటీవల పరిమితుల పేర, బంజర్ల పంపిణీ పేర భూమి ఖండనం ఒకటి ప్రారంభమైనది. ఇది కూడా అభివృద్ధి అంకొందాము. ఇప్పుడు భూ వనరుల మీద విధింపబడిన పరిమితులను ఇంకా తగ్గించాలని అంటున్నారు. ఆ తగ్గింపు అభ్యుదయ దిశలో ఒక ఉత్తమమైన పిట్టుగా గూడా చాలా రాజకీయ పక్షాలచేత భావించబడుతున్నది.

దేశంలో సాంకేతిక పద్ధతి వ్యవసాయం వచ్చి ఫలసాయం పెరిగింది కాబట్టి ఆ పరిమితులు తగ్గించాలని ఈ వాదంయొక్క సారం కనిపిస్తున్నది. ఆ పద్ధతి అధిక ఆదాయాన్ని వినియోగించి భూమి ఎంతవరకు బుణ విముక్తుడు కాగలబురుతున్నాడు అన్న విషయం పరిశీలించినట్లయితే, ఇప్పటి పరిమితులలో అదాయం కూడా ఆ రైతులకు అటు రావటంలేదని అర్థం అవుతుంది.

మనదేశంలో ప్రభుత్వ బుణాలను సంపాదించే పద్ధతి ఒక విధంగా వ్యక్తి బుణాల సంపాదన విధంగా జరగడంలేదు. ఇతర దేశాలలో అది ఒక ప్రత్యేకమైన అంశంగా చూడబడుతూ ఉంటుంది. అటువంటి సంపాదన ఇక్కడకూడా శాస్త్రపద్ధతిగా జరపబడే పక్షంలో గ్రామీణ ప్రాంతాలలో ఒక్క వ్యవసాయం మీదనే ఆధారపడుతున్నవారి బుణభారం వారి ఆదాయాలను మించి ఉంటుందని స్పష్టంగా గోచరించవచ్చు. అటువంటి పరిస్థితిలో పరిమితులపేర భూవసతి ప్రమాణాలను తగ్గిస్తే అప్పుడు ఆదాయం తగ్గి కొత్తరకమైన సామాజిక సమస్యలు సంభవం కావచ్చు.

పైగా దేశంలో ధరలను ఒక స్థితిలోనికి తీసుకొనిరాకుండా ఏవిధ రకం ఆలోచన చేసినప్పటికిన్నీ ఆ ఆలోచన సఫలం కాదు. దేశంలో ఇన్ని ప్రణాళికలు అమలు పరచినా, ఉద్దిష్ట లక్ష్యం సాధ్యం అయినారా పోడానికి ప్రతి ప్రణాళికలోను నడిమధ్య కాలంలో విషమ స్థితి ఏర్పడ్డానికి కారణం ఇదే కాబట్టి ప్రణాళికలను గురించి ఎటువంటి కొత్త ఆలోచన చేసినప్పటికిన్నీ అది ముఖ్యంగా దేశంలో అసమతౌల్యంలో ధరలను ఒక పద్ధతిలోనికి తీసుకు రావడానికి సమర్థమైనదిగా ఉండాలి. అటువంటి ఆలోచనను గాక తదితరమైన ఆలోచనలు ఎన్ని చేసినా, అని కలిపినా ; ఇంత వరకు దేశంలో జరిగిన లాభాలు.

—:o:—

రోజు కూలీల పై సమ్మెదారుల దాడి

కాకినాడలో పారిశుద్ధ్యం పనివారి అఘాయిత్యం

కాకినాడ మే 19: కాకినాడ పరిసరాలలో గల జగన్నాథపురాలో నిన్న మొన్న రాత్రి విశాఖపట్నం నుండి తీసుకువచ్చిన 16 మంది పారిశుద్ధ్యం పనివారు పొలాలలో లారీని ఖాళీచేయబోతుండగా సమ్మె చేస్తున్న నూరు మంది పారిశుద్ధ్యం పనివారు వారిని బాగా కొట్టారు.

గాయపడిన వారిని అపస్మారస్థితిలో చేర్చారు. ఈ పైన కూడా గాయపరచారు వారు. వారికి పెంటనే వైద్య చేశారు. శ్రద్ధగా చూస్తున్నారు. 14 మంది కాకినాడ యిద్దరికి బెడ్ పేషంట్లుగా వైద్యం చేశారు.

పరిసరాలలోని తువ్వలతో సమ్మెచేస్తున్న పారిశుద్ధ్యం పనివారు పాంచిఉండి తమపై దాడి చేశారని గాయపడిన వారిలో ఒకరు పేర్కొన్నారు.

కర్రలతోను, సైకిల్ చైనులతో కొట్టారట. సూచారం అందగానే పోలీసులు హుటాహుటిని అక్కడకు వెళ్లారు. సమ్మె చేస్తున్న 20 మంది పనివారిని అరెస్టు చేశారు. వారిని రిమాండులో ఉంచారు. 147, 304,438 306, 353 సెంబంధిత క్రింద వారిని నిర్బంధంగా తీసుకున్నారు. పాయింటా ఉన్న లారీని ఇద్దరు పోలీసు బందోబస్తుతోపంపారు. సమ్మె చేస్తున్న వారు లారీని తగులబెట్టడానికి యత్నించారని విదేయులైన పనివారు తమలో సహకరించకపోతే వారిని చంపుతామని బెదిరించారని పోలీసులు పేర్కొంటున్నారు. గాయపడిన వారి ఒకరి కాలుకు దెబ్బతగిలింది.

ప్రభుత్వ ఆసుపత్రి నుండి విదేయులయిన ఒక పని వానిని తీసుకుపోయి దూరంగా పడేసి పెట్టారని తెలుస్తున్నది.

—:o:—

విజయవాడ సిటీ కాంగ్రెసు కమిటీ

రద్దయి తాత్కాలిక కమిటీ ఏర్పడే అవకాశం

విజయవాడ, మే 19: విజయవాడ సిటీ కాంగ్రెసు కమిటీ త్వరలో రద్దయి ఒక తాత్కాలిక కమిటీ ఏర్పడగలదని కూడా తెలుస్తోంది.

ప్రస్తుత సిటీ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు తమ అధ్యక్ష పదవికి రాజీనామా యిస్తూ ముఖ్యమంత్రికి ఒక లేఖ వ్రాసినట్లు చెప్పబడుతోంది.

విజయవాడ సిటీ కాంగ్రెసు కమిటీ పునర్నిర్మాణం కావాలని గత ముప్పిసలో కవుప్పిలు ఎన్నికలు జరిగినప్పటి నుండి కొందరు సభ్యులు కోరుతూ వచ్చారు. కాని ఏదో ఒక కారణంచేత అవని యిప్పటివరకు జరగలేదు.

రాష్ట్ర రాజకీయ సమీక్ష

తెలంగాణాలో జరుగుతున్న అభివృద్ధిని గూర్చి ప్రధానమంత్రి ఆధ్వర్యాన ఏర్పాటైన పర్యవేక్షక సంఘం ఢిల్లీలో మే 11న సమావేశమై అభివృద్ధి పథకాలు శీఘ్రతరంగా అమలు అయ్యేటట్లు చూడాలన్నారు. సమావేశానికి ముందు ముఖ్యమంత్రి ప్రధానమంత్రిని కలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ కృషిని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ కృషిని ప్రధానమంత్రి అర్థంచేసుకున్నదని ముఖ్యమంత్రి తెలిపారు.

ఢిల్లీలో వున్నప్పుడు ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి మూడు సార్లు కలిశారు. ముఖ్యమంత్రి కేంద్రమంత్రివర్గంలో చేరుతారనే వార్తలుగూర్చి ముఖ్యమంత్రే ప్రధానమంత్రితో అంతరంగిక గోష్ఠిలో ఎత్తారని వినవస్తోంది. తాము కేంద్రమంత్రివర్గంలో చేరుతామనే వార్తలుగూర్చి పత్రికలవారు అడుగగా ఆ వార్తలు చెత్తవార్తలనీ, సందర్భశుద్ధి లేనివనీ చెప్పినని ముఖ్యమంత్రి అనగా ప్రధాన మంత్రి మందహాసం చేశారట. ఆ మంద హాసమంతరార్థం ఏమైనట్టు !

తాము యిక్కడే వుంటున్నామని, తాము ఢిల్లీ వెడుతున్నామనే వార్తలు కట్టుకథలనీ ఢిల్లీనుంచి హైదరాబాద్‌కు తిరిగి వచ్చాక, ముఖ్యమంత్రి చెప్పారు. మే 14వ తేదీ మాసు కోటలో జరిగిన బహిరంగ సభలో అదే మాట కుండబద్దలుకొట్టినట్లు చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతీయ సంఘాధ్యక్షులు శ్రీ జి. చొక్కారావు ఢిల్లీలో ప్రధానమంత్రిని కలిసినప్పుడు మిగతావారితో పరిష్కారం విషయం మాట్లాడవున్నదని అధికార కాంగ్రెసు వారు చెబుతున్నారు. శ్రీ చొక్కారావు మరుసటి ప్రధానమంత్రి తెలంగాణా సమస్య పరిష్కారానికి ఎంతో ఆసక్తి చూపిస్తోందంటున్నారు. వారు ప్రధాన మంత్రినే గాక రక్షణ మంత్రిని ప్రణాళిక మంత్రిని, దేశీయాంగ వ్యవహారాల శాఖను సంబంధించినవారిని కలుసుకున్నారు. ఇవాళ తాము కొత్తగా చెప్పిన ప్రతిపాదన ఏమీలేదని సమస్య పరిష్కారానికి ఇదివరకు చేసిన ప్రతిపాదనలే వారి ఆలోచనలో ఉన్నదని అంటున్నారు. ముఖ్యమంత్రి, ప్రజా సమితి అధ్యక్షులు కూడా కలసి రావాలని కోరుతున్నారు.

ఈ నాయకులు ఢిల్లీనుంచి తిరిగి వచ్చాక వారం తిక్కముందే ఢిల్లీనుంచి ఒక వార్త వచ్చింది. మేఘాలయ పద్దతిన్నా ఒక మెట్టుతక్కువలో తెలంగాణా సమస్యకు పరిష్కారాన్ని శ్రీ చొక్కారావు ప్రధానమంత్రితోను, ఇతరులతోను ప్రస్తావించినట్టు అందులో వున్నది. రెండేళ్ళుగా సమస్య పరిష్కారానికి తాము కృషి చేస్తున్నామని సమాలోచనల్లో అనేకసార్లు అనేక పరిష్కార మార్గాలు సూచించబడినవి శ్రీ చొక్కారావు చెబుతున్నారు. శ్రీ చొక్కారావు పరిష్కారం, పరిష్కారం అని ఢిల్లీ వెళ్ళి వస్తున్నప్పుడల్లా పత్రికలు గందరగోళం అవడం తప్ప పరిష్కారం మాటకు తావులేదని ప్రధానమంత్రి సన్నిహితులు అంటున్నారు.

సమైక్య ఆంధ్రప్రదేశే ప్రధానమంత్రి కోరుతున్నదని ముఖ్యమంత్రి చెబుతున్నారు. తెలంగాణా సమస్యకు పరిష్కారం కోసం ప్రధానమంత్రి తలంగాణా ఉన్నదని శ్రీ చొక్కారావు ప్రభృతులు ఉదహరిస్తున్నారు.

రాష్ట్రంలో రాష్ట్రం పద్దతి ఒప్పుకునే దానికన్నా ప్రత్యేక రాష్ట్రమే ఒప్పుకోదగినది ఉపఖండానికి గాని, ప్రత్యేక రాష్ట్రానికి గాని ప్రజలు సిద్ధంగా లేరని ముఖ్యమంత్రి ఇది వరకు ఉగహరించారు. తెలంగాణా ప్రజా సమితి అధ్యక్షులు డా. చన్నారెడ్డి ప్రధాన మంత్రి ఏదైనా పరిష్కారానికి ప్రతిపాదన చేసి తమను అడ్వైస్తే, ఢిల్లీ వెళ్లడానికి సిద్ధమని నాడు, నేడు కూడా చెబుతున్నారు. శ్రీ చొక్కారావు ప్రతిపాదనపై ముఖ్యమంత్రి భావాలు కనుగొనడం ఈ పరి ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లినప్పుడు జరుగుతుందని ఢిల్లీ వార్త తెలుపుతోంది. ఇప్పుడున్న అధికారాలు ఇది వరకే ఇచ్చేశాలనీ, ఇంక ఇవ్వడానికి మిగిలినవి ఏమీ లేవని ముఖ్యమంత్రి స్పష్టపరిచినట్లు అంటోంది. ప్రత్యేక బడ్జెట్టు, ప్రణాళిక వివరాల రూపాందించడంలో చేయవు, తిప్పింది ప్రాంతీయీకరణ అన్నీ ఇదివరకు దాఖలు పర్చినట్లే ప్రధాన మంత్రి నైఖరి ఉభయ వర్గాలకు ప్రమాదంగా ఆపుపెట్టినట్లయితే అదు రెండు గుర్రాల స్వారి చేస్తుందనవచ్చు.

ప్రధానమంత్రి ఏ వేళకు ఏ విధంగా వ్యవహరిస్తుందో చెప్పలేమని అన్నలు ప్రతి పక్షాల వారు కూడా చెబుతూ వస్తున్నారు. అతిరథ, మహారథులకు అదు గుణపాఠం చెప్పగలదంటున్నారు. ఎన్నికల వరకు ముఖ్యమంత్రికి సంసం లేదని ఆయన ఆప్తవర్గం చెబుతోంది. తెలంగాణాలో కాంగ్రెసు విజయానికి ప్రతి పక్షాలైన ప్రజాసమితితో ఆయన ఏదో విధంగా రాజీ చేసుకునే అవకాశాలున్నాయని రాజకీయంగా ప్రస్తుతం దూరంగా ఉంటూ సన్నిహితం కావాలనే వారు తెలుపుతున్నారు. ప్రాంతీయ సంఘానికి చట్టబద్ధమైన అధికారాలు ఇస్తే రాజ్యాంగాన్ని సవరించాలనీ, అట్టి ప్రతిపాదనే వస్తే మిగతా రాష్ట్రాలవారు తమ తమ కోర్కెలు వెల్లడిస్తే, దేశంలో గందరగోళం ఏర్పడుతుందని ఆధికార కాంగ్రెసు వర్గం వారి వాదిస్తున్నారు. ముఖ్యమంత్రి తప్పుకోవి, తెలంగాణా ప్రజా సమితి అధ్యక్షులు కొంతవరకు తృప్తి పరిస్తే తెలంగాణాలో కొత్త కాంగ్రెసు అవకాశాలు మెరుగు కావచ్చు పని ఒకప్పుడు కాంగ్రెసులో ఉండి భిన్నంగా దూరం అయిన వారు చెబుతున్నారు.

మేఘాలయ పద్దతికి ఒక మెట్టు దిగువ ప్రతిపత్తి అనే వార్తను గూర్చి డా. చెన్నారెడ్డి వ్యాఖ్యానించ నిరాకరించారు. తాము సభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ మూలా రారుమల్లారెడ్డి అయితే ప్రజా సమితి సమాలోచనలు డా. చెన్నారెడ్డికి సర్వాధికారాలు ఇచ్చినదని చెప్పారు. ప్రధాన మంత్రి ఏ విధంగా వ్యవహరించేది ఉభయ సభలకు ధైర్యంగా చెప్తేశారు. ఏమంటున్నా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధికారంలో ఉన్నారు గనుక వారిని ఢిల్లీకి ప్రధానమంత్రి ఆహ్వానించి ఇక్కడ పరిష్కారానికి దోహదం చేస్తుందని ప్రతిక్షణాల ఆశ. ఆ ఆశ కలిగించని అధికార కాంగ్రెసు వారు.

ప్రభుత్వ ఉద్యోగులు తమ కోర్కెల సాధనకు ప్రదర్శించిన సమ్మె అయోగ్యం వారాలు దాటి ఆలోచారంలో పడింది. ఇదేదో బాగుడు వ్యవహారమైంది. పరిస్థితి స్తంభించి పోయింది. ప్రజలు అన్నీ పడుతున్నా హడావిడి పట్టబట్లు ఉద్యోగులు గాని, ప్రభుత్వం గాని కూర్చుంటే లాభం లేదు. ప్రభుత్వం హామీలు ఉద్యోగులు, ఉద్యోగులే మంచు రావాలని ప్రభుత్వం కూర్చుంటే ప్రజల గతి ఏమి కాను? మేమున్నామని మధ్య వర్తులు కొందరు వస్తున్నారు గదా పరిష్కారం జరించడానికి పరిష్కారాన్ని సాధించడం ప్రభుత్వ అవశ్య కర్తవ్యం.

ఈ రాజకీయాల కల్లోలం ఇట్లా వుండగా వోరుగల్లులో పోతన స్మారక చిహ్నం ఒకటి కట్టాలనే కృషి కొంత చురుకుగా సాగుతోంది. తెలుగు జాతిగుండెలనీ మహాభాగవత కావ్యంద్వారా భక్తిభావనలభరితులనుగానూ, తన్మయత్వంతోతాదాత్మ్యముగలవారినిగానూ చేసిన మహాకవి పోతనకు వోరుగల్లులో స్మారక చిహ్నం ఏర్పరచాలనే కృషి రెండేళ్ళక్రితం ప్రారంభమైంది. వోరుగల్లు పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ నరహరిశెట్టి ఉపాధ్యక్షులు ఈ స్మారక సంఘానికి అధ్యక్షులు. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు పోషకవర్గంలోనివారు. ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ గవర్నర్లను ఈ ఉత్సవానికి ఆహ్వానించే నన్నాహాలు ఉన్నారు. కొన్నేళ్ళక్రితం బమ్మెర పోతన స్మారకంగా ప్రారంభించిన గ్రంథాలయం గోడదగ్గరే ఆగిపోయింది. ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన కార్యక్రమానికి విఘ్నంవచ్చింది. సంతోషి, యాభైవేల రూపాయలతో ఆ కార్యక్రమాన్ని ఇకముందు పూర్తి చేస్తారట.

వోరుగల్లులో బహిరంగ రంగస్థలము, మందిరము నిర్మించాలని. అందుకు అయిదు లక్షల రూపాయలు సేకరించాలని అంటున్నారు. మొదట స్వల్పంగానే అంటగా పనా తరువాత స్మారక చిహ్నం నిర్మాణం కూడా పూర్తవుతుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ఉద్యమానికి సహాయ పడుతోన్నట్లు. తెలంగాణా ఉద్యమంతో ఈ యిట్లాం మరింత పడింది. అది మొదటంలో సాంస్కృతిక కార్యక్రమాలపైని పట్టి నిర్మాణ సంఘం వారు దృష్టి పెట్టిన్నారు. వరంగల్లు, హనుమకొండల మధ్య పురపాలక సంఘం ఈ స్మారక నిర్మాణానికి నాలుగువేల గజాల స్థలం మంజూరుచేసినది. ఆంధ్రప్రదేశ్ తెలుగు రచయితల సంఘం ఉపాధ్యక్షులు శ్రీ నరసింహారావు, మరి కొందరు మరికొన్ని నిధులు ఇచ్చారు. తెలుగుజాతిని ధర్మమార్గ ప్రవర్తకులుగా తీర్చిదిద్ది రామభక్తి స్వామి భాగ్యములోలాలాడించిన పోతనకు స్మారకచిహ్నం స్థాపించటకన్నా తెలుగుజాతికి ధన్యత మరొకటి ఏమున్నది? త్యాగము, ధర్మము, దైవభక్తి, పాపభీతి, ప్రజలలో ప్రజ్వలింపచేసే మహాకావ్య రచనచేసిన పోతన స్మారక చిహ్నానికి వోరుగల్లులో ఆకుసార్పణ చెయ్యటమేగాక అది సత్వరమే పూర్తి అయేటట్లు తోడ్పడటం తెలుగు ప్రజల, ప్రభుత్వంవారి విధ్యుక్తధర్మము.

—పి. ఆర్.

నందిగామ తాలూకాకు నాగార్జున సాగర్ నీరు: చెన్నారెడ్డి అభ్యంతరం

ఖమ్మం, మే 19 : ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గంలో ప్రజాసమితి అభ్యర్థి పోడిపోయినందుకుగా నిన్నటి చెందలేదనీ, ఏదో కొద్ది వోట్ల తేడాతోనే ప్రజాసమితి అభ్యర్థి వోడిపోవడం జరిగిందనీ, కార్యకర్తలు మన వోటర్ల వద్దకే కాక ప్రజల వద్దకు వెళ్ళి వారితో సంబంధాలు పెట్టుకుని లక్ష్యసిద్ధికి కృషి సల్పవలెనని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ఖమ్మంలోని పురపాలక సంఘ సమావేశ భవనములో జరిగిన ప్రజాసమితి కార్యకర్తల సమావేశంలో వక్కాణించారు. నిర్దిష్టమైన సత్యత్వములు చేర్చించవలెనని, బోగస్ సభ్యత్వాలన్ని ప్రయోజనము లేదనీ, ఎక్కువ సభ్యులను చేర్చించి ప్రజలలో సమితికి గల విలువబడిని ప్రదర్శించి తద్వారా తమ లక్ష్యసాధనకు ఉద్యుక్తులుకావాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గములో కనీసం ఏబది మందిగల సేవాదళం ఏర్పాటు కావాలనీ, వారి దుస్తులు వారే ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.

వానార్పు ఎసిఎస్ ఎడమ కాలువ గురించి ప్రసంగిస్తూ 1969 నాటి ఒప్పందమును బుట్టదాఖలుచేసి కొట్టివేసినందు దాటవేసి నిటారు సందిగ్ధానికు మరలిచేటంటం డా: కె. ఎల్. రావు పత్రికలనుని, దానికి శ్రీ సిద్ధారెడ్డి తన గ్రామమున్నట్టు 14000 ఎకరములకు సాగు లోకి వస్తుందనే అపేక్ష కారణం కావచ్చునని అన్నారు. నీటిని సందిగామకు ఎందుకు పంపించాలని ప్రశ్నించారు. డా: కె. ఎల్. రావు స్వయంగా ఇంజినీరు కావడంలో ఇంజినీర్లు వారు చెప్పినట్టు ఒకమారు కాలువ లోతు తగ్గించటం, మరియొకమారు పెంచడం చేసి, నందిగామకు నీరు మళ్లించడానికి ప్రయత్నించారని అన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వచ్చామని, వారు యీ విషయంలో పరిత్యాగ చర్య తీసుకోవిషక్షంలో శ్రీమతి ఇందిరాగాంధి ఊరుకుంటుందని తాను భావించడంలేదని అందుకుముందుగా కాలువలు త్రవ్వకం ప్రారంభం కాకముందే ఆ ప్రాంతాలలో త్రవ్వకాన్ని ఆపుచేసి ప్రయత్నానికి రైతులు నడవ్వక్యంగా కృషిచేసి, డా: కె. ఎల్. రావు పథకాన్ని మమ్ముడేయాలని కార్యకర్తలకు తెల్పారు.

జిల్లా ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ పర్వ దేవభట్లు విశ్వవాభం సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీ చెన్నారెడ్డి వెంట శ్రీయుతులు మూకల నరోత్తమరెడ్డి, కె. వెంకట్రామారెడ్డి వున్నారు.

ప్రభుత్వోద్యోగులు రిలేదీక్షారాదీక్షలు జరుపుచున్న ప్రదేశానికి శ్రీ చెన్నారెడ్డి వెళ్ళారు. అక్కడ గుమికూడిన ఉద్యోగులను సంబోధిస్తూ, తెలంగాణా ఉద్యమకాలంలో తెలంగాణా నాన్ గెజిటెడ్ ఉద్యోగులు సమ్మె 37 దినాలు పాటించి ఉద్యమానికి పరిపక్వత చేకూర్చి చారిత్రక ప్రతిష్ఠ సమకూర్చగలిగారనీ ఈ వాదు ఆంధ్ర, తెలంగాణా ప్రాంత ఉద్యోగులు జరుపుతున్నారనీ సమ్మె సాగిస్తూ వారి కోరికలపై పోరాడటం సమంజసమనీ, అందుకు ప్రజాసమితి కార్యకర్తలు ఎప్పుడూ వారికి అండదండలివ్వగలరనీ, ఆంధ్ర తెలంగాణా ముల్కీ నిబంధనలపట్ల, ఆంధ్ర ప్రాంత ఉద్యోగులు ఎంతవరకు సహకార నీయగలరో తమకు తెలియదనీ, వారికి సహకరిస్తే మంచిదనీ అన్నారు. ఉద్యోగుల కోర్కెలను పరిష్కరించడంలో సంప్రదించటానికి ముఖ్యమంత్రి వెనుకంజవేయడం సమంజసంగా లేదనీ, ఆయన పైఖరి హేయమైనదనీ, అసహకార వైఖరి నదనీ చెప్పారు. ఉద్యోగుల తాత్కాలిక సహాయం చేయలేని నిస్సహాయ తలోనున్నప్పుడు ముల్కి నిబంధనలు మొదలగు తదితర కోర్కెలను పరిశీలించడానికైనా సంప్రదించ వచ్చునని గదా అనిఅన్నారు. తాను ఆర్థిక మంత్రిగా యున్నప్పుడు ఉద్యోగులకు అవసరవస్తువులు నిర్ణీత ధరకు సరఫరా చేయవలసినదిగా ప్రతిపాదించానని యస్. జి. వోలు వాయుకుడు శ్రీ శ్రీరాములు నిరాకరించారన్నారు.

ఎన్. జి. వో. ల సంఘ అధ్యక్షుడు శ్రీ మురళీకృష్ణ, కేంద్ర సంఘము అమోదించిన తీర్మానం, తెలంగాణా ఉద్యోగుల సమస్యలు ప్రత్యేక రాష్ట్రంలో మాత్రమే తీరగలవని అనేది ఇంకా అనుభవంలోనే యున్నదని అన్నారు. శ్రీ చెన్నారెడ్డి చూపిన సానుభూతికి కృతజ్ఞత తెలిపారు.

పెట్రోలుధర లీటరుకు 3 పైసలు పెరిగే సూచన

క్రూడ్ నూనెధర పెరుగుదల తప్పనిసరి ఫలితం: దేశంలో క్రూడ్ ఉత్పత్తికి ప్రభుత్వం కృషి

న్యూఢిల్లీ, మే 19: క్రూడ్‌నూనె ఎగుమతులు యికతప్పదని లేదోయనయిన పెట్రోలియం సరుకుల ధరలు పెంచుతదని ప్రభుత్వం యిప్పుడు పరిశీలిస్తున్నది.

బొంబాయి నుండు దిగుమతి చేసుకున్న క్రూడ్‌నూనె ధర ప్రతిపదికగా పెట్రోలియం సరుకుల ధరలు ప్రభుత్వం నిర్ణయించింది. నవంబర్ నాటకు దిగుమతి చేసుకున్న క్రూడ్‌నూనెధర బ్యారెల్ ఒకటికి 3.పౌ డాలర్లు.

అయితే క్రూడ్‌నూనె ధర బ్యారెల్‌కు 35 సెంట్లు పెరిగింది. జూన్ ఒకటి నుంచి మరో 35 సెంట్లు పెరుగు తుంది. ఈ పెరుగుదల వలన పెట్రోలు సరుకుల ధరలు ఎలా పెరుగగలవో ప్రభుత్వం పరిశీలిస్తున్నది. పెట్రోలు ధర లీటరుకు రెండు మూడు పైసల ధర పెరుగుతుందని మానె నిపుణులు భావిస్తున్నారు.

ప్రభుత్వం యిప్పుడు యీ అంశాలను పరిశీలిస్తున్నదని కేంద్ర పెట్రోలియం రసాయనాల మంత్రి శ్రీ పి. సి. సేథీ విశ్వ విశాఖపట్నంలో యిష్టాగోష్ఠిగా మాట్లాడుతూ తెలియ జేశారు.

వాకనా క్రూడ్‌నూనె దొరకే మార్గాలు లేనందువలనూ, తాము చెప్పిన క్రూడ్ ధర అతి తక్కువ అని ఆ మానె సరఫరా చేస్తున్న వారు స్పష్టం చేసినందువలనూ దేశంలో పెట్రోలు వాడకం నిల్లినంత తగ్గించాలనీ, దేశంలోనే క్రూడ్‌నూనె ఉత్పత్తి అవకాశాలను గురించి గట్టిగా పరిశోధనలు జరుపాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు శ్రీ సేథీ తెలిపారు. క్రూడ్ నూనె ధర పెరుగుదలలో కొంతవరకైనా భరించవలసిందిగా విదేశీ నూనె సంస్థలతో ప్రభుత్వం చర్చలు జరుపుతున్నట్లుగా కూడా మంత్రి తెలియజేశారు.

దేశం ఆర్థిక పరిస్థితి దెబ్బతినకుండా పెట్రోలు వినియోగం తగ్గించటానికిలున్నదేమో పరిశీలించిన నిపుణుల సంఘం సమర్పించిన నివేదికను ప్రభుత్వం యిప్పుడు పరిశీలిస్తున్నది. నష్టపరులుగా బాగ్గుతో ఎరువుల కర్మాగారం నడపడం, రైల్వేలలోడీసిల్ ఎంజిన్లను వడులుగా విద్యుదీకరణను ప్రవేశపెట్టడంవంటి చర్యలను ఆ పరిశీలన సంఘం సూచించినట్లు మంత్రి తెలియ జేశారు.

మూలాత్పత్తుల గురించి మంత్రి వివరిస్తూ మూలాత్పత్తుల కార్యక్రమాలు ప్రభుత్వ రంగానికే పరిమితం కావాలన్న విధానంలో ఎటువంటి మార్పులేదని అన్నారు. అయితే ప్రత్యేక విధానంలో కొన్ని మార్పులతోనైనా విదేశీ సంస్థల సహకారంతో మూలాత్పత్తుల కార్యక్రమం విస్తరించే అవకాశాలను గురించి పరిశీలించటానికి తాము సిద్ధంగా వున్నామని మంత్రి అన్నారు.

కేంద్రమంత్రిత్వశాఖ యిటువంటి ప్రతిపాదనలకొస్తుంటాయి పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది.

నిదేశి సంస్థలు నిర్వహిస్తున్న మానె అద్ద కర్మాగారాలకు అవసరమైన క్రూడ్ మానె దిగుమతికై బ్యారెలకు 1.62 డాలర్ల చొప్పున వారికి విదేశీమారకం మంజూరు చేసినట్లు నిలిపివేసిన సమావేశంలో ప్రసంగించిన కేంద్రమంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ బి. ముఖర్జీ పేర్కొన్నారు.

—:o:—

పట్టణ పారిశుధ్య బాధ్యత

సన్మాన సభలో కాంగ్రెసు కార్యకర్తలకు డా. కె. ఎల్. రావు హెచ్చరిక

విజయవాడ, మే 18 : ఉద్యోగుల సమ్మె మూలంగా విజయవాడ పట్టణ పారిశుధ్యం ప్రమాదకరంగా పరిణమిస్తున్న యీ పరిస్థితులలో ప్రతి పౌరుడు పారిశుధ్యం కాపాడటానికి బాధ్యత వహించి, స్వయంగా రోడ్డు, మురికి కాలువలు శుభ్రం చేసే కార్యక్రమం నిర్వహించవలసిందిగా కేంద్రమంత్రి డా. కె. ఎల్. రావు యిక్కడ కాంగ్రెసు కార్యకర్తలకు హెచ్చరించారు.

జిల్లా కలెక్టరు చేస్తున్న కృషిని ప్రశంసించి కేవలం అధికారులు నిర్వహించే కార్యక్రమం సరిపోదనీ అందువల్ల కాంగ్రెసు కార్యకర్తలు యీ కర్తవ్య బాధ్యత నిర్వహణకు పూనుకోవాలని డా. రావు ఉద్బోధించారు.

విజయవాడ పట్టణం కాంగ్రెసుదే కమ్యూనిస్టులది కాదని తమ విన్నికలలో ఋజువు చేసిందని, అందువల్ల కాంగ్రెసు కార్యకర్తలు ధైర్యంగా ముందుకు వచ్చి యీ కార్యక్రమం నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

డా. రావుకు యీ రోజు సాయంకాలం కాంగ్రెసు కార్యాలయంలో పిటి కాంగ్రెసు తరపున సన్మానం జరిగింది. పిటి కాంగ్రెసు సంయుక్త కార్యదర్శి శ్రీ కోట సుబ్రహ్మణ్యం సన్మాన పత్రం సమర్పించారు. కార్యదర్శి శ్రీ వై. వి. రామచంద్రరావు డా.రావుకు నూతన వస్త్రాలు బహూకరించి ఆయన నతీమణికి కూడా నూతన వస్త్రాలు అంద చేయవలసిందిగా కోరార

నిరోధ్

కుటుంబ నియంత్రణకు
సులువైన, మరక్షితమైన పద్ధతి

కావాలి. పిల్లలు యోగ్యతకు తగ్గ కోరుకున్నప్పుడు మాత్రమే పుట్టేటట్టు చేసుకోవచ్చు. పిల్లలు పుట్టటాన్ని మీ కోరిక ప్రకారం వాయిదా వేసుకునే శక్తి మీకు నిరోధ్ యిస్తుంది. నిరోధ్ (కండోమ్) సులువైనది, మరక్షితమైనదీ కాబట్టి ప్రపంచమంతటా దానిని వుపయోగిస్తున్నారు. నిరోధ్‌ను వుపయోగించటంవల్ల మీ ఆరోగ్యం దెబ్బతినదు. నిరోధ్ మేలిరకం రబ్బరుతో తయారుచేయబడినది. అనికి ప్రమాణం పట్టిక్రీయిస్తోంది. అందువల్లనే 15 పైసలకూ 3 దాన్నవ కొన్నవ ధరకు నిరోధ్‌ను అమ్ముతున్నారు. నిరోధ్ రబ్బరు తొడుగులను కిరాణా అంగడాలు, మందుల షాపులు, జనరల్ మర్చెంట్లు, క్లీనీ దుకాణాలు మొదలైన చోట్ల అమ్ముతున్నారు. తమకుటుంబం అదుపులోకోరుకునే పురుషులందరూ—నిరోధ్

తయారు 70/15

చర్మ వ్యాధులకు
అద్భుతమైన నివారణ కలదు

మెడిమిక్స్

కొనతగినది

నుంగుమచ్చ, తామరగజ్జ (తొడలయందు దురద), తామర, తీట, దెబ్బలకాయలు, నొప్పులు, తెల్ల పాత, నల్లపాత మొదలగువాటికి అనామధేయమైనది.

అన్ని మందుల షాపులలో దొరకును.

Cho'ayil Pharmaceuticals,
14, A. P. Road, MADRAS-7.

భగీరథి నుండి టన్నెల్ ద్వారా యమునకు నీటి సరఫరా

యమునా నదీ ప్రాంతం అంతా సస్యశ్యామలం

కొత్త పథకం: డా. కె.ఎల్. రావు వెల్లడి

విజయవాడ, మే 19: ఉత్తర కాశికి 40 కిలోమీటర్ల దూరంలో భగీరథి నుండి ఒక టన్నెల్ ద్వారా యమునా నదికి నీటి సరఫరా జరిగే ఒక నూతన పథకం యుద్ధప్రాతిపదికన జరుగుతున్నదనీ, దీని మూలంగా యమునా నదీ ప్రాంతం అంతా సస్యశ్యామలమయ్యే అవకాశం కలుగుతుందనీ కేంద్ర నీటిపారుదల, జల విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డా. కె. ఎల్. రావు నిన్న లండన్‌కు వెళ్లే ముందు చేశారు.

యమునాజలాలలో మన్నుతూ నీరు తక్కువగా వుంటూనే, ఉత్తర ప్రదేశ్, హరియానా ఢిల్లీ రాష్ట్రాలు ఎప్పుడూ యమునా నదీ జలాల విషయంలో తగాదా పడుతుంటాయని డా. రావు వివరించారు.

ఇంతకాలం భగీరథి కన్నా యమున ఎత్తు మట్టంలో వుంటుందనే అభిప్రాయం సర్వత్రా వ్యాపించి వుండేది, కాని ఇటీవల 15 రోజుల క్రితం తాను ఆ ప్రాంతానికి పోయి అందుకు సంబంధించిన వివరాలు పరిశీలిస్తుంటే యమునకన్నా భగీరథియే ఎత్తుమట్టంలో వుందని తేలిందని డా. రావు వెల్లడి చేశారు. ఇప్పుడు ఇంజనీర్లంతా ఈ విషయం అంగీకరించి భగీరథి నుండి ఒక టన్నెల్‌ద్వారా నీరు సరఫరాచేసే పథకంతయారు చేస్తున్నారని డా. రావు వివరించారు.

వార్తా పత్రికలు

బావిపాలు

కర్నూలు సమీపంలో నమ్మి చేసిన స్నేహితుని అఘాయిత్యం

కర్నూలు, మే 19: ఒక బావిలోనికి నీరు తీసే ఒక భార్యను, పిల్లలు, ఇద్దరు పిల్లలు, సమీపంలో నున్న ఉపయోగ లేని బావిలో పెట్రోలుతో నింపుకొని వచ్చి ఒక మనిషి బావిలో కొంతసేపు ఎదురుగా కూర్చుని వారు బావిలో కొంతసేపు ఎదురుగా కూర్చుని వారు.

వీ బిల్లా, పత్రిక కల్లాలు టాక్సీలో వస్తున్నాయి. ఆ రెండు టాక్సీలు ఆ డ్రైవరుకు తెలుసునట్టున్నారని డ్రైవరు వెళ్ళాడు. పాత్రికేయుడు దానివారుగారిని తెలుసుకున్నాడు. పాత్రికేయుడు బయటకు లాగి వారు బావిలో పారిపోయారు.

ఇది నమ్మి పోయిన్న ఎమ్. జి. ఒ.ల కార్యక్రమంగా వేళ్ళాడుతున్నది. ఎమ్. జి. ఒ.ల నమ్మకం వమ్మయిన వార్తలను సమ్రగంగా ఆ పత్రిక ప్రకటించలేదని అంటున్నారు. ఇలా జరిగిందని చెప్పబడుతున్నది. ఈ సంవర్ధంలో ముగ్గురిని అరెస్టు చేశారు. వారిని ఫస్టుక్లాసు మేజ్రస్టేటు ముందు హాజరు పరచగా జామీను పై విడుదల చేశారు.

రెవిన్యూ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిపై జరిగిన దవర్జన్యం సందర్భంగా నలుగురిని అరెస్టు చేసి మేజ్రస్టేట్ ముందు హాజరు పరచగా జామీనుపై విడుదల చేశారు.

జ్యోతిషము

శ్రీ లాలాలంకవేయ ప్రశ్న
12 రాశుల జాతకము రు. 5— ప్రశ్నలు, రు. 2. ఇవిసి. తర్వాత అదనము. ప్రశ్న పేరు, సమాధానములు, జాబు వ్రాసినవెంటనే, క్షేమము తెలిపే తాయెత్తు, వివాహపొత్తులు, 2వర్షపు, వల్లారిపాటితోలు, గుంటూరు—2

55 రోజులు సంపూర్ణ ఉత్తరదేశ యాత్ర
కాశీ - హరిద్వార్ - నేపాలు - ఎంబడ్డారకలతో సహా
9—6—71న హైదరాబాదునుండి ప్రత్యేకముగా బయలుదేరుతుంది. కాశీలో 2 రోజులు, బదరీనాథ్ వెళ్ళి వస్తారు. 2 రోజుల ప్రయాణం కాఠ్మండులో జరుగుతుంది. 1 రోజు ఊరు 1 రోజు రు. 100 లు అదనపు ఖర్చు. ఊరు తిరుగు రైలుబండి. } రు. 725/—
టికెట్లకు:— A. రామయ్య, ప్రధానమంత్రి.
శ్రీ రాజగోపాల్ ట్రావెల్ సర్వీస్, మూలపేట, విజయవాడ—3
ప్రధాన: K. మురళి, జనరల్ మేనేజర్, తిరుపతి.

పారదోలండి—పేసవి అలసటను!
ఆహ్వానించండి—సెలవల చుట్టుకుదనాన్ని!

ఫోస్‌ఫోమిన్ తో

ఫోస్‌ఫోమిన్‌తో ప్రొద్దున్న నిద్ర లేవగానే హాయిగా పెలవల చుట్టుకుదనమును పొందండి. అది బి కాంప్లెక్స్ విటమిన్లు మరియు మల్టీవుల్ గ్లిసరో ఫోస్ఫేట్లుగల అరుపచ్చని వంద్ల టానిక్. ఫోస్‌ఫోమిన్ వేసవి అలసటా పిరుత్సాహములను పారదోలుతుంది. శక్తిని చేకూరుస్తుంది. ఆకలిని అధికము చేస్తుంది మరియు దేహమంతా రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది. ఫోస్‌ఫోమిన్‌ను నేడే కొనండి! ఫోస్‌ఫోమిన్‌తో మీ కుటుంబము పెలవలను శక్తి ఉత్సాహములతో గడుపుతుంది.

కుటుంబము అంతటికి ఫోస్‌ఫోమిన్ వల్ల ఆరోగ్యము కలుగును.

SARABHAI CHEMICALS
శ్రీ ఇ. ఆర్. సర్కార్ & సన్స్ ఇండస్ట్రియల్ కెమికల్ వారి కలర్ట్ స్టోర్ కొనుక్కుని రిప్రాం: కిరి కైమ్స్ వారు ఉపయోగించుకు కరంచంద్ ప్రేమచంద్ ప్రయివేట్ లిమిటెడ్
Shigl MPHAIO/71 Tar



నమ్మకమైనవి!
బలిష్ఠమైనవి!!

CYCLON
చెయినులు

సైకిల్ చైనులు,
హెవీ డ్యూటీ సైకిల్ చైనులు,
మరియు సైకిల్ రిక్షా చెయినులు.

సైక్లాన్ ప్రోడక్ట్స్
ప్రైవేట్ లిమిటెడ్
సత్యమంగళం రోడ్, కోయంబత్తూరు-6



VSK CP 250 TEL

మద్రాసులో నాగిరెడ్డి ప్రభృతుల అరెస్టు

కుట్రకేసులో ప్రాసిక్యూషన్ సాక్షి నటేశన్ కథనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 19: శ్రీ తరిమెల నాగిరెడ్డి, మరి 46గురు విప్లవ కమ్యూనిస్టుల కుట్ర కేసును విచారిస్తున్న అదనపు సెషన్సు న్యాయమూర్తి శ్రీ కె. వెంకటరమణ న్యాయస్థానంలో ప్రాసిక్యూషన్ సాక్షి, మద్రాసు వాస్తవ్యుడు శ్రీ ఆనంద నటేశన్ సాక్ష్యం చెప్పారు. సాక్షిని ప్రాసిక్యూషన్ న్యాయవాది శ్రీ భీమేశ్వరరెడ్డి పరీక్ష చేశారు.

శ్రీ నటేశన్ సాక్ష్యం చెబుతూ, తాను మద్రాసులో శ్రీ ఏ. శంకరరావు (ముద్దాయి) తమ్ముడి ఇంట్లో వంటవాడుగా పని చేసే వాడినని, 1969 న సంవత్సరం డిసెంబర్ 12 న తేదీన శంకరరావు తమ్ముడు, ఆయన కుటుంబంతో ఢిల్లీ వెళ్ళారని, శ్రీ శంకరరావు వారిని రైల్వే స్టేషన్ దాకా వదలి వచ్చారని, అన్నారు.

డిసెంబర్ నెల 18 న తేది రాత్రి 7 గంటలకు ఒక టెలిఫోన్ సందేశం వచ్చింది, అందులో ఎవరో ముందు తెలుగులో మాట్లాడారని, తనకు తెలుగు రాదని చెప్పాక శ్రీ శంకరరావుకు సందేశమని ఇంగ్లీషులో చెప్పారని శ్రీ నటేశన్ తెలిపారు.

శ్రీ శంకరరావు ఫోన్‌లో మాట్లాడి, 8 లేక 10మంది వంటి వ్యక్తులు యింటికి వస్తున్నారని, వారికి భోజన సదుపాయాలు చూడాలని చెప్పినట్లు ఆయన తెలియజేశారు. ఆ తర్వాత ఆయన కారులో పై రాత్రి 8.30 గంటలకు పలు గురు వ్యక్తులతో కారులో వచ్చారని, వారు సామాన్యులో ఇంటి ఆ భవనంలోని మొదటి అంతస్తుకు వెళ్లారని ఆయన చెప్పారు.

రెండు గంటలకు మధ్యాహ్న భోజనం, 3.30 గంటలకు టీ వారికి తాను యిచ్చినట్లు సాక్షి తెలిపారు. మేడ పై గదిలోకి రావద్దని శ్రీ వజ్రవేలు చెట్టి (ముద్దాయి) తనతో చెప్పారని, ఆ రోజు రాత్రి 8.30 గంటలకు శ్రీ శంకరరావు మరి కొందరు కారులో యింటికి తీసుకు వచ్చారని, సాక్షి పేర్కొన్నారు. వీరందరూ యింట్లో వుండగా శ్రీ శంకరరావు భోజనగదిలో వున్నారని, ఆ రోజు రాత్రి తాను గారేజిలో పడుకున్నానని, రాత్రి సుమారు రెండు గంటల వేళ పోలీసు అధికారులు తమను నిద్ర లేపారని, మీరెవరు, ఎందుకు వచ్చారని తాను అడగ్గా, వారు తమను గట్టిగా అరవద్దని చెప్పి, భయం తలుపు దగ్గరకు తీసుకు వెళ్లి తలుపులు తట్టమన్నారని, అలా తలుపు తట్టగానే లోపలి కైట్లు ఆర్పివేయబడి వెంటనే తలుపులు తెరవబడ్డాయని సాక్షి వివరించారు.

అక్కడకు వచ్చిన పోలీసు అధికారులలో కొంతమంది స్థానిక పోలీసు అధికారులు, తుపాకులు ధరించిన పోలీసులు వున్నారని సాక్షి తెలిపారు. లోపలి వ్యక్తులందరినీ అక్కడ చేర్చినట్లు, పోలీసు అధికారులు చెప్పినట్లు తనను వరండాలో కూర్చోమని చెప్పినట్లు సాక్షి వెల్లడించారు.

ఎగ్మూరు కోర్టులో తాను వాంగ్మూలం యిచ్చినట్లు ఆయన చెప్పారు. శ్రీయుతులు తరిమెల నాగిరెడ్డి, వజ్రవేలుచెట్టి, వేమిరెడ్డి వెంకటరావు, ఎమ్. రామారావు (అందరూ ముద్దాయిలు) లను ఆయన కోర్టులో గుర్తు పట్టారు.

ముద్దాయిల న్యాయవాది శ్రీ ఎన్. వి. ఎస్. పట్టాభిరాం క్రాస్ పరీక్షకు సాక్షి సమాధానమిస్తూ, యింటిలోనికి వచ్చినప్పుడు పోలీసులు ఏవైనా కాగితాలు స్వాధీనపర్చుకున్నారో లేదో తాను చెప్పజాలనని, తాను ఏవంటి కాగితం మీద సంతకం పెట్టలేదని, తనను నిద్రపుత్తుగా వున్నందున పోలీసులు తనను వరండాలో ఒకమూల కూర్చోమన్నారని, పోలీసులను చూసి తాను భయపడినందువల్ల తాను అక్కడి పరిస్థితులను గమనించలేదని అన్నారు.

గారేజికు, ప్రధాన భవనానికి మధ్య ఎంత దూరం వుంటుందని ముద్దాయిల తరపు న్యాయవాది ప్రశ్నించగా, సాక్షి పెద్దపోలు అలాంటి ప్రశ్నలువేయవద్దన్యాయమూర్తితో గట్టిగా చెప్పారు. తన తలను గట్టిగా పట్టుకుని తాను సరిగ్గా సాక్ష్యం చెప్పలేనని, కార్చుంటానని సాక్షి ఆవేశంగా అన్నారు. న్యాయమూర్తి కోపగించుకుని మీ ఆవేశం వళ్లగక్కేందుకు యిది స్థలం కాదని మందలించారు.

అప్పుడు కొద్ది నిముషాలు సాక్షికి విరామం యిచ్చినట్లు న్యాయమూర్తి అంటుండగానే సాక్షి కోపంతో ముద్దాయి లాంటి శంకరరావు వైపు చూస్తూ ఈ ఆంధ్ర పెద్దమనిషిల్లారే నేను ఈ కేసులో యిరుక్కున్నాను. నా జీవితం పరిక్షిస్తున్నారు అని గట్టిగా అంగ్లంలో అన్నారు. ఆయన ఆ మాట అనగానే కోర్టు గదిలో నవ్వులు ప్రతిధ్వనించాయి.

వెంటనే సాక్షికి ఒక కుర్చీ చూపించి ముద్దాయిల న్యాయవాది ఆయనను క్రాస్ పరీక్షచేశారు. ఈ అంచరు నిముషాల కాలంలో సాక్షి పడవలెందు గ్లాసుల నుంచి నీళ్ళు తాగారు. ఆ తర్వాత జరిగిన క్రాస్ పరీక్షలో సాక్షి చాలా అమాయకంగా సమాధానాలు చెప్పారు. తర్వాత ముద్దాయి శ్రీ వజ్రవేలుచెట్టి సాక్షిని క్రాస్ పరీక్ష చేశారు.

శ్రీ తరిమెల నాగిరెడ్డి క్రాస్ పరీక్షకు సమాధానమిస్తూ, పోలీసులు ముద్దాయిలు తొమ్మిది మందిని అరెస్టు చేసినప్పుడు వారి సంఖ్య గుర్తుంచుకోలేదని, పోలీసులు వారిని లుంగీలు, బనియన్లలోని శరీరాలలోకి మార్చుకుపోయినప్పుడు తాను చూడలేదని తెలిపారు. అంతటితో కోర్టు మంగళవారం ఉదయం 8.30 గంటలకు వాయిదాపడింది.

ప్రకటన

ఆంధ్ర పారస్వత పరిషద్విద్వాన్ పరీక్షకు ప్రత్యక్షముగాను, పోస్టుద్వారాలు ట్యూషన్ యివ్వబడును. వివరములు 20 పై. కవరు పంపినగాని, సమక్షమునగాని తెలిసికొనవచ్చును. S.V.T. College. 131/22, కోట, నంద్యాల

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పి డబ్ల్యుడి. రహదారులు భవనములశాఖ

సవరణ

Proceedings No. 25694/D3 60
dt 4—5—71

టిడ్ టెండరు నోటీసు నం. 25694/D3/60 తే 17—4—71 నకు సవరణ:—

పై నుదహరించిన టిడ్ టెండరు నోటీసులో (1) మరియు (2) అనుబంధములలో పేర్కొనిన పనుల పేర్లు, ఈ క్రింది విధముగా మార్చబడినవి:—

పని పేరు:— రాజమండ్రి కాకినాడ రోడ్డు మైలు 29/4 (కి. మీ. 47.2) లో సబ్బక్కోటు వద్ద రైల్వే వారు బ్రిడ్జికి నిర్మాణ రోడ్డు వేయుట

పై పనికి కుదువబడిన ధరావత్తు సొమ్ము రూ. 45,000. ఈ పనికి టెండరు పెట్టుటకు I, II మరియు అనుభవము గల III తరగతుల కంట్రాక్టర్లు అర్హులు. టెండరు పెట్టేటప్పుడు బదిలు అమ్మకపుపన్నులో నుండి రూ. 206. పనిపూర్తి చేయు కాలము 24 మాసములు.

మిగతా వివరములలో మార్పులేదు.

సి. నారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి. డబ్ల్యుడి. (రోడ్స్ అండ్ బిల్డింగ్స్) కాకినాడ సర్కిల్. కాకినాడ.

6% ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటి బోర్డు బాండ్స్ 1983

రు. 450 లక్షలకు

(పద్దు చెల్లించుటకు, అసలు తిరిగి యిచ్చుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హామీ గలదు)

ఇండియన్ ట్రస్టు చట్టముక్రింద ఈ బాండ్సు ట్రస్టీ, సెక్యూరిటీలు మరియు ఇన్యూరెన్సు చట్టము, బ్యాంకింగ్ కంపెనీల చట్టముక్రింద ట్రస్టీడ్ సెక్యూరిటీలుగ పొందగలవు.

వారి విలువ రు. 99—75 చొప్పున రూపాయలకు సమాన మొత్తముగా 24 మే 1983న తిరిగి ఇవ్వబడును.

చందాలను తొలుగుగా లేక చెక్కుల రూపములో 24 మే 1971 నుండి తీసుకొనెదరు. మొత్తము చందాదార్ల పూర్తి మొత్తము సమానంగా రు. 495 లక్షలకు చేరునంతవరకు చందాలు నోటీసు లేకుండగనే చందాదార్ల జాబితాలు మూసివేయబడును. కాని 29 మే 1971 తేదీన బిజినెస్ పూర్తి అయ్యే లోపున మాత్రము పై జాబితా ముగింపబడదు.

దరఖాస్తులను (ఎ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచీలలోనూ, బొంబాయి, మద్రాసులలో గల బ్రాంచీలలోనూ (బి) స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఢిల్లీ, కలకత్తా, బెంగుళూరు బ్రాంచీలలోనూ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచులు లేని చోట్ల గల స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలోనూ (సి) రాష్ట్రంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ మరియు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచులు లేనిచోట్ల ప్రభుత్వ ట్రెజరీలలోనూ (డి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోగల అన్ని ఆంధ్రా బ్యాంకు బ్రాంచీలలోనూ (ఇ) ఆంధ్రప్రదేశ్‌లో గల సిండికేట్ బ్యాంక్ బ్రాంచీలన్నింటిలోనూ స్వీకరించెదరు.

జారీకి సంబంధించిన నిబంధనలు గల ప్రకటనను మరియు దరఖాస్తు ఫారములను, పై తెలిపిన అన్ని రిసీవింగ్ ఆఫీసుల లోనూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని, అన్ని ట్రెజరీలు, సబ్ ట్రెజరీలలోనూ, ఎలెక్ట్రిసిటి బోర్డు కార్యాలయములలోనూ లభించగలవు.

పునః పెట్టుబడి పథకం

మే 31వ తేదీకి ముందే చేరండి

* లాభం క్రింద మీకు లభించే సొమ్మును మరలా ఆటోమేటిక్‌గా యూనిట్లలో పెట్టుబడి పెట్టుట.
* సంవత్సరంలో ఎన్నడూ లేనంత తక్కువ ధరకు అదనపు యూనిట్లు.
* చక్రవడ్డీతో మూలధనం ఎక్కువ కావటం.
* మీ ఇష్టానుసారం పథకం నుంచి ఉపసంహరించుకునే స్వేచ్ఛ.

హోల్డరు, నిర్ణీత దరఖాస్తు ఫారం తెప్పించుకోండి.

అడ్రసు మార్పు గురించి, మే 31వ తేదీలోగా తెలియజేయండి

* ఏవయినా మార్పులు, ప్రత్యేకంగా మీ అడ్రసుకు సంబంధించిన మార్పులు మీరు సూచింప దలచినట్టయితే, ట్రస్టు కార్యాలయానికి ఆ విషయం సరాలంలో తెలియజేయండి.....అంటే మే 31వ తేదీలోగా.
* మీ సరి ఫికేట్, డివిడెండు తదితరాలను మీ సరయిన అడ్రసుకు సరాలం పంపేందుకు దీని వలన ట్రస్టుకు వీలుకలుగుతుంది.

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా

బొంబాయి, న్యూఢిల్లీ, కలకత్తా, మద్రాసు.

davp 71/83

రాక్‌ఫోర్ట్ బ్రాండ్ దాల్మియా సిమెంట్ తో జాతీయ పురోగమనం.

ఇండియన్ ప్రొడక్ట్స్ ఎగ్జిబిషన్ లో నిర్మించిన అతిన్న కనిన పరిమితుల కంటె రాక్ ఫోర్ట్ బ్రాండ్ దాల్మియా సిమెంటు సమ్మిళిత పరిమితులు కలిగి ఉన్నది

దాని యొక్క అద్భుతమైన పటిష్టత, అల్కలీల ఉధృత పర్యవసాన పరిశోధనల గల శక్తి వల్ల రాక్ ఫోర్ట్ బ్రాండ్ దాల్మియా సిమెంటు ముఖ్యంగా నీటి ప్రక్కలతలకు నీటి అడుగున ఉండే కట్టడాలకు ఎంతో అనువైనది. గ్రామీణ జీవితంలో మరింత ఆనందం, అభివృద్ధి అభ్యుదయాలను కలిగించే అందుకు రాక్ ఫోర్ట్ బ్రాండ్ తోడ్పడం చేస్తున్నది.

రాక్‌ఫోర్ట్ దాల్మియా సిమెంట్
కట్టింగ్ నీడ్: రేపటి కాంక్రీటు కొరకు
దాల్మియా సిమెంటు (భారత్) లిమిటెడ్
కర్నూల్ అడ్రెస్ & పోస్టు: దాల్మియాపురం (కడపజిల్లా)
హెడ్ ఆఫీసు: 4, మిషన్ రోడ్, న్యూఢిల్లీ-1
కోల్ కన్సైనింగ్ ఏజెంట్లు:
కడపలో కన్సైన్మెంట్స్ లిమిటెడ్
దాల్మియా పురం (కడపజిల్లా)

de A DALMIA ENTERPRISE

SOVAN/10676

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3
Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667 & 522